రిజిస్టరు నెం. 1920 రిజిస్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక 161 *** హైదరాబాద్ గురువారం 21-6-1962 *** 4 పేజీలు 7 నయాపైసలు

'బాత్రూంలో తప్ప ఆలోచనల కుతీరుబడి ఉండేది కాదు'

బెంగుళూరు, జూన్ 20: వచ్చి పోయే వాళ్ళ సంఖ్య అధికంగా ఉండి తీరుబడి ఉండేది కాదు కాబట్టి ముఖ్యమంత్రిగా నేనేదైనా ఆలోచించుకోవాల్సివస్తే బాత్‌రూంలో ఉన్నప్పుడు ఆలోచించుకొనే వాడినని శ్రీ ఎస్. ఆర్. శాంతి నేడు విలేఖరులతో అన్నారు. ముఖ్యమంత్రిగా వైదొలుగుతున్నానుగనుక ఇక పడక గదిలోను, ఆఫీసు గదిలోను కూడా ఆలోచించుకో గలుగుతా నన్నారు. ఆయన అధికారంలోఉన్న 102 దినాలూ ఉదయం 6 నుండి రాత్రి 12 వరకూ పనిచేసే వాడినన్నారు మధ్యలో ఒక్కగంట విశ్రాంతి తీసుకొనేవారట.

కర్నల్ భట్టాచార్యకు నాల్గేళ్ళ శిక్ష తగ్గింపు

కరాచి, జూన్ 20

లెఫ్టినెంటు కర్నల్ భట్టాచార్యకు విధించబడిన 8 సంవత్సరాల కఠిన శిక్షను నాల్గు సంవత్సరాలకు తగ్గిస్తూ పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ ఉత్తర్వు చేసినట్లు నేడొక ప్రకటన వెల్వడింది. పాకిస్థానులో అక్రమంగా ప్రవేశించి గూఢచారి పనిచేస్తున్నారన్నారన్న నేరంపై కర్నల్ భట్టాచార్యకు పాక్ సైనిక న్యాయస్థానం 8 సంవత్సరాల శిక్ష విధించి ఉంది. భట్టాచార్య అధ్యక్షుని దయాభిక్షయి దరఖాస్తు పెట్టుకోగా యీ శిక్ష తగ్గింపు జరిగిందట.

మరో రెండేళ్లు మున్సిపల్ ఎన్నికల వాయిదాకు ప్రతిపక్ష నిరసన

శ్రీ కాంతి మంత్రి వర్గం రాజీనామా

నేడే మైసూరురాష్ట్ర నాయకత్వానికి శ్రీ నిజలింగప్ప ఏకగ్రీవ ఎన్నిక

బెంగుళూరు, జూన్ 20

మైసూరు కాంగ్రెసు శాసనసభ పార్టీ నాయకుడుగా శ్రీ నిజలింగప్ప ఎన్నుకోబడనున్న సందర్భంగా యీ సాయంత్రం ప్రస్తుత ముఖ్య మంత్రి శ్రీ ఎన్. ఆర్. కాంతి గవర్నర్ శ్రీ మంగళదాస్ పక్వాసాకు తన మంత్రి వర్గం రాజీనామాను అందజేశారు.

నూతన నాయకుడు ఎన్నుకోబడే వరకూ అధికారంలో ఉండాల్సిందిగా శ్రీ కాంతిని గవర్నర్ కోరారు. రేపు నూతననాయకుని ఎన్నిక జరుగగానే ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు ఈలోగానే సాగుతున్నాయి కూడా. పార్టీలో సయోధ్య నిమిత్తము మాజీ ముఖ్య మంత్రి శ్రీ బట్టి వర్గం పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పనే పార్టీ నాయకుడుగా ఎన్నుకోడానికి గత రాత్రి అంగీకరించి ఉన్నందున రేపు ఉదయం సమావేశములో శ్రీ నిజలింగప్ప ఏకగ్రీవంగా ఎన్నుకోబడు తారు. శ్రీ బట్టివర్గం చూపిన మూర్తిని శ్రీ కాంతి ఆహ్వానించారు. ఇది ముమ్మందు మంచికే దారి తీయగలదని ఆయన ఆశించారు. శ్రీ కాంతి మంత్రివర్గం మైసూరులో 102 దినాలు అధికారంలోఉండి రేపటి ఎన్నికకు గాను హైకమాండునుండి ఎవరూ రారనీ తాను హోం మంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రికి ఫోనులో అన్ని వ్యవహారాలూ పరిష్కారమైనకగ్రీవంగా ఎన్నిక జరుగనున్నట్లు తెలిపానని శ్రీ కాంతి పేర్కొన్నారు. శ్రీ నిజలింగప్ప పటిష్ఠమైన సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచగలరు కాబట్టి మైసూరు రాజకీయ పరిస్థితి జాగుపడగలదనికూడా శ్రీ కాంతి ఆశించారు.

తాను ముఖ్య మంత్రిగా ఉన్న కాలంలో టీచర్లకు ట్రిపుల్ జెనిఫిట్ పథకం అమల్లోకి తెచ్చానని సాలుసరి 2400 ఆదాయంకన్న తక్కువ ఆదాయముగలవారి పిల్లలకు సూర్యోదయ పాఠశాలా విద్యపరకు ఉచిత విద్యా సౌకర్యం కల్పించానని (అంతకు పూర్వం ఇది రు. 1200 ఆదాయం వరకే పరిమితమై ఉండేది) శ్రీ కాంతి విలేఖరులతో అన్నారు.

ఒక్క రోజున ఐదు ఊళ్ళలో అగ్ని ప్రమాదాలు

నల్గురి మృతి, 7న్నర లక్షల ఆస్తినష్టం

హైద్రాబాదు, జూన్ 20

ఈ వారంలో రాష్ట్రములోని వివిధ ప్రదేశాల్లో జరిగిన 5 అగ్ని ప్రమాదాలందు నల్గురు చనిపోయారు, రు. 761 వేల ఆస్తినష్టమైంది.

జూన్ 18న ఖమ్మం సమీపానగల బూడులబండ గ్రామంలో 181 ఇళ్లు తగులబడి రు. 208000 నష్టమయింది. ఆదేరోజున పశ్చిమ గోదావరిజిల్లా బువ్వనపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగి 2 ఇళ్లు ఆస్తిమసిఅయింది. ఆ మరుసాడు ఉదయం కృష్ణా జిల్లా ఉయ్యూరులో 230 ఇళ్లు కాలిపోయాయి. 20 మంది గాయపడ్డారు. అందులో ఇద్దరు చనిపోయారు. ఉయ్యూరులో కూడా 2 లక్షలఆస్తి పరభరామప్రతి అయింది. ఉయ్యూరులో ఆ క్రితంరోజే అగ్ని ప్రమాదం జరిగి 260 ఇళ్ళు తగులబడిపోయాయి. ఒకరు చనిపోయి ఉన్నారు కూడా అందులో లక్షన్నరఆస్తి నష్టమైంది. 18వ తేదీ రాత్రి తూర్పు గోదావరి జిల్లా పడమటపల్లి గ్రామంలో 16 గుడిసెలు కాలిపోయాయి ఒక స్త్రీ మరణించింది, 9 వేల ఆస్తి నష్టమైంది.

శ్రీ మురార్జీ దేశాయి విదేశ పర్యటన

జులై 1 నుండి 22 వరకు

న్యూఢిల్లీ, జూన్ 20

భారతార్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి మూడు వారాలపాటువిదేశ పర్యటనకు వెళ్ళనున్నారు

శ్రీ దేశాయి జులై 1వ తేదీ రాత్రి లండన్‌కు బయలు దేరతారు. ప్యారిస్, బ్రస్సెల్స్, బాన్, రోం మున్నగు నగరాలకు కూడా ఆయన వెళ్లి జులై 22న తిరిగి వస్తారు.

బ్రిటిష్ కామన్ వెల్త్‌మంత్రి డంకన్ సాండిస్‌తో బరోపా ఉమ్మడి మార్కెటులో బ్రిటన్ చేరిక, తద్వారా భారతీయ ఎగుమతుల పరిరక్షణ విషయాలపై తానుజరిపిన చర్చల వివరాలను శ్రీ మురార్జీ దేశాయి రేపు లోకసభలో ప్రకటిస్తారు.

ఎర్రగడ్డలోగల మానసిక వ్యాధుల ఆస్పత్రిలో మానసిక వైద్య సంస్థకు కేంద్ర ఆరోగ్య ఉపమంత్రి డాక్టర్ డి.యస్. రాజు జూన్ 12వ తేదీ సాయంత్రం 5 గంటలకు ప్రారంభోత్సవం జరుపుతారు.

కాశ్మీర్ వివాద పరిష్కారానికి కృషి

ఇండియా, పాకిస్తాన్ లే పూనుకోవాలని ఘనా ప్రతినిధి వాదన

న్యూయార్క్, జూన్ 20

భద్రతా మండలి సమావేశంలో ఘనా ప్రతినిధి క్వాసన్ సాకే, కాశ్మీర్ సమస్యను ఇండియా పాకిస్తాన్‌ల సంప్రదింపులకు వదలాలని, ఇవి ఐక్యరాజ్యసమితి పరిధిలో భద్రతా మండలి మరియు మిత్రరాజ్యాల ప్రోత్సాహంతో ఈ వివాద పరిష్కారానికి కృషిచేయాలని కోరాడు.

భద్రతామండలి కాశ్మీర్ వివాద పరిశీలనను గతరాత్రి ఒంటి గంటకు సమావేశమైంది. గత ఆదివారం ఇక్కడికి వచ్చిన భారత రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ పాకిస్తాన్ విదేశ మహమద్ జఫరుల్లాఖాన్ ఈ చర్చలో తమ దేశాలకు ప్రాతినిధ్యం వహించారు. ఈ రెండుదేశాల ప్రతినిధి వర్గాలు మండలి ఈ వివాదంపై జరిపే చర్చలో ఓటింగ్ హక్కు లేకుండా పాల్గొన్నాయి.

మొదటివక్త ఘనా ప్రతినిధిఅలెక్స్ క్వాసన్‌సాకె జఫరుల్లాఖాన్‌ను కృష్ణమీనన్‌ను ఈ సమస్యపై వారిదేశాల అభిప్రాయాల మండలిసభ్యులకు సవివరంగా తెలియచేసినందుకు అభినందించారు. ఈ రెండు రాజ్యాలు తమ వాదనలే సరియైనవిగా భావిస్తున్నాయని ఘనా భద్రతా మండలి సభ్యదేశంగా పంచశీలికయి తన బాధ్యతను నిర్వర్తింపవలసి ఉన్నదని అన్నారు.

ఈ వివాదంవల్ల ఉభయ దేశాల సంబంధాలు యింకా చెడిపోవడము వాంఛనీయంకాదని ఘనా ప్రతినిధి అన్నాడు. ఈ వివాద పరిష్కారక్రమంలో భద్రతామండలి సూచించిన ప్రాతిపదికల్లో పాటింపవలసి ఉంటుందని ఇండియా పాకిస్తాన్‌లు రెండూ వీనిని అంగీకరించే ఉన్నాయని అన్నారు.

సమితి 1948 మరియు 1949లో చేసిన తీర్మానాల ప్రాతిపదికపై డాక్టర్ గున్నార్ జారింగ్ చేపట్టిన కృషి ఫలప్రదం కాలేదు కావున తిరిగి ఆ ప్రాతిపదికపైనానే ఈ సమస్యా పరిష్కారానికి కృషిజరుగాలో లేక క్రొత్త ప్రాతిపదికపై జరుగాలో భద్రతామండలి నిర్ణయించాల్సిఉన్నదని ఈతడన్నాడు ఈ రెండు తీర్మానాలు కాశ్మీర్ ప్రజల స్వయంనిర్ణయాధికారం అప్రాంతాన్ని నిష్పక్షపాతం చేయడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని ప్రతిపాదించాయి ఈ ప్రాతిపదికను కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి ఉభయ దేశాలు అంగీకరించినవి అని ఘనా ప్రతినిధి క్వాసన్ సాకే తెలిపాడు.

సమితి ప్రధాన కార్యాలయంలో భద్రతామండలి మరియు ఇండియా పాకిస్తాన్‌లమిత్రరాజ్యాల ప్రోత్సాహములో ఈ రెండు దేశాలు ఈ జటిలమయిన వివాద పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈతని ప్రసంగం తర్వాత భారత కాలమానం ప్రకారం గురువారం 00.30 నిముషాలకు మండలి సమావేశం వాయిదా పడింది

మిగ్ విమానాల అమ్మకం ప్రతిపాదన

రష్యా చేయనే లేదని ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 20

సోవియటు యూనియన్ నుండి మిగ్ ఫైటర్ విమానాల కొనుగోలు గూర్చి ప్రభుత్వ స్థాయిలో ఉభయ ప్రభుత్వాల మధ్య ఇంతవరకు ఎట్టి వ్యవహారము జరుపబడలేదని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో స్పష్టము చేశారు.

సోవియట్ మిగ్ విమానాలగూర్చి భారతీయ ఇంజనీర్లు కొన్నిప్రాథమిక దర్యాప్తులు జరిపారని వారు తెలిపిన అంశాల బట్టి ఈవిమానాల కొనుగోలు గూర్చి ప్రభుత్వము కొంత ఆలోచనలో పడ్డదని వీరన్నారు. భూపేశ్ గుప్త ఈ సందర్భంగా వేసిన ప్రశ్నపై మాట్లాడుతూ శ్రీ నెహ్రూ సోవియట్ ప్రభుత్వము ఈ విమానాల అమ్మే ఉద్దేశ్యాన్ని ప్రకటించిందని భూపేశ్ గుప్త ఎలా అభిప్రాయ పడుతున్నారో తాము ఎరుగమని బ్రిటిష్ ఉత్పత్తి దారులు వివిధ కారణాలవల్ల మన కూపర్ సానిక్ విమానాలకు ఇంజన్లు సరఫరా చేయనందున వానికి అనువైన ఇంజన్ల కొనేందుకై మన ఇంజనీర్ల బృందం సోవియట్ యూనియన్ వెళ్ళిందని కాని వారి ఇంజన్లు మన విమానాలకు పరిపోవని తేలిందని అప్పుడు మన ఇంజనీర్లు మిగ్ విమానాల పరిశీలించి వారి అభిప్రాయాల ప్రభుత్వానికి తెలిపారని అంతకన్నా సోవియట్ యూనియన్ నుండి ఎట్టి ప్రతిపాదన చేయబడలేదని స్పష్టం చేశారు.

భూపేశ్ గుప్త:- అట్టి ప్రతిపాదనే లేనప్పుడు అమెరికా బ్రిటనులు ఇంత గోల చేస్తుండటానికి కారణము.

ప్రధాని:- మనకు కేవలము వానిపై శ్రద్ధతీసుకొనాలని ఆసక్తి ఉన్నది బ్రిటను తన విమానాల మనకు అమ్మదలుస్తున్నదిగూడా అందుకే డుంకన్ సాండిస్ ఈ విషయమై ప్రస్తావించాడు-

వాజ్‌పాయ్:- రష్యను మిగ్ విమానాల కొనే తీరుకు చైనాతో మనకు యుద్ధము సంభవిల్లితే వానిని చైనాకు వ్యతిరేకముగా వాడవచ్చునా?

ప్రధాని:- ఈ విమానాలు ఇతరులకు వ్యతిరేకంగా వాడే ప్రశ్నేమున్నది. మరము ఆ విమానాలకొని వానిని ఉత్పత్తి చేసుకోదలుస్తున్నాం. మనకు అవసరమైనప్పుడు వానిని వాడుకోగలం.

గుప్త:. సోవియటు యూనియను నుండి వీరి అమ్ముతామని వీనిని భారతదేశములో ఉత్పత్తి చేసుకోవడానికి అవసరమైన సహాయాన్ని ఇస్తామనే ప్రతిపాదన చేయబడలేదా?

ప్రధాని:- చర్చింపవలసి అంశాలనేను చర్చింపదలచడములేదు-ప్రభుత్వ స్థాయిలో రెండు దేశాల మధ్య ఎట్టి ప్రతిపాదనా చేయబడలేదు కేవలం మన ఇంజనీర్లు వానిని చూచివచ్చారు.

కాశ్మీర్ సమస్య ముఖాముఖి సంప్రదింపులు అవసరం

భద్రతామండలిలో ఇండియాకు నాల్గురాజ్యాల మద్దతు

న్యూయార్క్, జూన్ 20

ఇండియా- పాకిస్తాన్‌లు ప్రత్యక్ష సంప్రదింపుల ద్వారా కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించుకోవాలని ఐక్య అరబ్ రిపబ్లిక్ ఐర్లాండ్ రుమానియా దేశాలు గూడ ఘనాతోపాటు నేటి భద్రతామండలి సమావేశంలో కోరాయి.

భద్రతామండలి కాశ్మీర్ సమస్యపై 1948 మరియు 1949లో తీర్మానాలు చేసినప్పటికి ఇప్పటికి అనియాలోను భారత ఖండంలోను పరిస్థితులు మారాయని కావున ఈ పరిస్థితుల నిర్లక్ష్యం చేయ వీలులేదని ఈ దేశాలు భారత దృక్పథాన్ని బలపరచాయి.

ఘన మరియు ఐర్లాండ్ ప్రతినిధులు ఈ రెండు దేశాలకు మూడవపక్షం తోడ్పడవచ్చుగాని అవి ఎట్టి నిర్ణయాన్ని వీనిపై రుద్దవీలు లేదన్నారు మండలిలో నెటచర్చ భారత దేశానికి అనుకూలముగా ఉన్నందున పాకిస్తాన్ కోరినవిధంగా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించవలసిన అవసరం ఉన్నదాలేదా చూడవలసి ఉన్నది. పరిస్థితి ఈ విధంగా మారినందున యునైటెడ్ స్టేట్సు కొంతమంత కోణాన్ని జరుపుటకు సమావేశాన్ని మరొక రోజుకు పొడిగించింది- పాకిస్తాన్ ప్రతినిధివర్గం యునైటెడ్ స్టేట్సు ఏదో ఒక విధంగా తీర్మానాన్ని ప్రతిపాదించి చేయగలదని దానిని సోవియట్ యూనియన్ వీటో చేయగలదని భావిస్తున్నది. పాకిస్తాన్ భద్రతామండలిలో చిన్న దేశాల సలహాను పాటించేవిధంగాలేదు. మండలి సమావేశం రేపు మధ్యాహ్నం జరుగుతుంది. రుమానియా ప్రతినిధి పాకిఫెసర్ వాపెగాను భారతదేశవాదాన్నే బలపరచారు. న్యాయంగా జమ్మూ కాశ్మీర్ భారత దేశానికి చెందినదేనని దాదాపు ఐదువందలపై చిలుకుసంస్థానాలవలెనే ఇదిగూడా భారతదేశంలో చేరిందని అన్నారు.

పాకిస్తాన్ సైనికకూటములలో ఉన్నదని ఇది సామ్రాజ్యవాదుల వలసపాలకుల ప్రయోజనాలకు ఉపయోగపడుతున్నదని కాశ్మీర్ వివాదాన్ని ఇండియా - పాకిస్తాన్‌లమధ్య పోరులు కొనసాగనివ్వాలనే ఉద్దేశంతోనే అవరిష్కృతంగా ఈ రాజ్యాలు ఉంచుతున్నాయని రుమేనియా ప్రతినిధి సూచించాడు. గోవాను విముక్తి చేసినప్పుడు కాశ్మీర్ సమస్య ప్రస్తుత వచ్చిందని ఈ విధంగా సామ్రాజ్యవాద దేశాలు భారతదేశంపై పగతీసుకొంటూన్నాయని ఈతను అన్నాడు

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి దోహదకారిగా మొదలు ఇతర దేశాల జోక్యంఉండరాదని రుమేనియా ప్రతినిధి కోరాడు శాంతిభద్రతల అభివృద్ధి కొరకై ఈ దేశాల సంబంధాలు బాగుపడాలని కాంక్షించారు.

రైల్వేలకు అవసముగా రు. 120 కోట్లు

మూడవ ప్రణాళిక రవాణా అవసరాల తీర్చడానికి

న్యూఢిల్లీ, జూన్ 21

మూడవ ప్రణాళికాంతము వరకు బొగ్గు మరియు ఇతర సరుకుల రవాణాకై చేయవలసిన ఏర్పాట్లు వనులకయి రైల్వే మంత్రాంగము అవసముగా రు-120 కోట్ల కేటాయింపవలసినదిగా కోరిందని రైల్వేల సమన్వయ మంత్రి షానవాజ్ ఖాన్ నేడు లోకసభలో తెలిపారు. ప్లానింగు కమిషన్ ఈ అవసరాన్ని గ్రహించిందని రైల్వే మంత్రాంగాన్ని అవసర కార్యక్రమాన్ని సిద్ధముచేయవలసిందిగా కోరిందని షానవాజ్ ఖాన్ ఎస్. సి. సామంత వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

గాలిఎత్తుల్లో అణ్వస్త్ర ప్రయోగ ప్రయత్న వైఫల్యం

వాషింగ్టన్, జూన్ 20

గాలిఎత్తుల్లో అణ్వస్త్రాన్ని ప్రయోగించదలచి అమెరికా కావించిన రెండో ప్రయత్నం కూడా నేడు సాగిరాలేదు. ఈ వైఫల్యానికి అధికారులు నిరాశపడినప్పటికీ కూడా ప్రయత్నం త్వరలోనే సాగగలదంటున్నారు.

హవాయికి 750 మైళ్ళదూరాన గల జాన్‌స్టన్ దీవినుండి అణ్వస్త్రం కూపకిఫార్ రాకెట్ వదలబడింది గాని ప్రయోగంలోప భూయిష్ఠంగా ఉన్నందున ఆరాకెట్‌ను ధ్వంసం చేశారు. ధ్వంసమైన రాకెట్ అణ్వస్త్రంభద్రతగల ప్రాంతాలలోనే సముద్రంలో పడిపోయాయి. వీటి రేడియో ధార్మికతవల్ల మానవులకేమి నష్టంవాటిల్లదని ప్రకటించబడింది కూడా జూన్ 14న మరొకటి పంటి ప్రయోగమే విఫలమైపోయింది.

ఆంధ్రలోని 44 కౌన్సిళ్ళకు చెందిన బిల్లుపై అసెంబ్లీచర్చ

ఐదేళ్లవ్యవధి సిద్ధాంతం మంచిదైనప్పటికీ ఇప్పుడు జరగ్వాలిన ఎన్నికలు నిలుపరాదని డిమాండు

హైద్రాబాద్, జూన్ 20

ఆంధ్ర ప్రాంతంలోని మున్సిపల్ కౌన్సిళ్ళ ఎన్నికల్ని 1962 జులై 1 నుండి 1964 జులై వరకూ వాయిదా వేయడానికి ఉద్దేశించిన బిల్లు అంశాలు ప్రజాస్వామ్య విరుద్ధమనీ ఎన్నికలు వాయిదా వేయడంద్వారా అధికార పక్షాన్ని బలపరచుకోడం జరుగుతుందనీ రాష్ట్ర శాసన సభలో ప్రతిపక్షాలవారు విమర్శించారు. ఈఎన్నికలు వాయిదా వేయకుండా వెంటనే జరిపించాలని వారు కోరారు.

సమగ్ర జిల్లా మున్సిపాల్టీల బిల్లు ఒకటి శాసన సభ ముందుకు రానున్నది. దీని ద్వారా మొత్తం రాష్ట్రములో మున్సిపాల్టీల కాల వ్యవధిని ఐదేళ్ళకు పెంచాలని తలపెట్టబడింది. కాగా మున్సిపల్ కౌన్సిళ్ళ యెన్నికల్ని మరో రెండేళ్లు వాయిదావేయాల్సిందిగా కొన్ని మున్సిపల్ కౌన్సిళ్ళు కోరిన మీదట యీ బిల్లు తేబడింది. నేడు శాసన సభలో బిల్లు ప్రథమ పరిశీలన ముగిసింది, రెండో పరిశీలన జర్గుతుండగా సమావేశం రేపటికి వాయిదా పడింది.

శాసన సభలోని కమ్యూనిస్టు పార్టీ పక్ష నాయకుడు శ్రీ పి. సుందరయ్య మున్సిపల్ కౌన్సిళ్ళ అధికార కాల వ్యవధిని మూడేళ్ళ నుండి ఐదేళ్లకు పెంచే సిద్ధాంతం మంచిదే సమ్మతి. కాని ఆ పాటితో ఎన్నికలు జరుగాల్సి ఉన్న కౌన్సిళ్ళకు కూడా ఎన్నికల వాయిదా వేయడం కూడదని శ్రీ సుందరయ్య పేర్కొన్నారు. రద్దుచేయబడిన మున్సిపాల్టీలకు, కాల వ్యవధి ముగిసిన మున్సిపాల్టీలకు, ఇప్పుడు వెంటనే యెన్నికలు జరిపించి సమగ్రబిల్లు ఆమోదింపబడిన తర్వాత మళ్ళీఐదేళ్ళ వ్యవధి 1964 లో యెన్నికలుజరిపించవచ్చునని ఆయనఅన్నారు. మున్సిపల్ వార్డుల పునర్నిర్మాణ పద్ధతిని కూడా ఆయన విమర్శించారు- సమాన జనాభా సమాన ప్రాతినిధ్యం లభించేట్లు వార్డులేర్పాటు కావాలన్నారు.

ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ 1964 వరకూ ఎన్నికలు వాయిదా వేసి అప్పుడు జరిపిస్తే మున్సిపాల్టీలు ఆపై జనరల్ ఎన్నికల్లో అధికార పక్షానికి తోడ్పాటుగా ఉంటాయన్న అభిప్రాయం ఉండిఉండవచ్చునన్నారు.

ఆంధ్రలో రద్దు చేయబడిన మున్సిపాల్టీలు 10 ఉన్నాయి. కాల వ్యవధి తీరిన మున్సిపాల్టీలు 84 ఉన్నాయి. అసలు మొత్తము మున్సిపాల్టీల సంఖ్య 58. అయితే 44 మున్సిపాల్టీల ఎన్నికల్ని వాయిదా వేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని శ్రీ టి. పోతరాజు (కమ్యూ) అన్నాడు.

శ్రీ జి. సి. కొండయ్య (కాం), ప్రతి రెండు మూడేళ్ళకు మున్సిపల్ ఎన్నికలు ఉంటే ముఖాతత్వం అరికట్టబడే వీలుంటుందని సూచించారు. త్వరత్వరగానే ఎన్నికలు జరిపిస్తే ప్రజాభిప్రాయానికి, ప్రజా విమర్శలకు భిన్న భిన్న గూర్పులు కాస్త భయపడాల్సి రాగలదని ఆయన అన్నారు. కాబట్టి మున్సిపాల్టీలకు మూడేళ్ళ వ్యవధిని అలాగే ఉంచాలన్నారు ఈ అభిప్రాయాన్ని మరో కాంగ్రెసు సభ్యుడు మహ్మద్ ఇస్మాయిల్ వ్యతిరేకిస్తూ పథకాలు అమలు జరుపాలన్నా మూడేళ్ల వ్యవధి నిజంగా అవ్యవధి అన్నారు.

బిల్లు రెండో పరిశీలన చేపట్టబడినప్పుడు శ్రీ సుందరయ్య కొన్ని సాధారణ విమర్శలు చేశారు. దానిపై స్పీకర్ శ్రీ బి. సంజీవరెడ్డి రెండో పరిశీలనలో కూడా సాధారణ చర్చ అనుమతించబడుతుందా అని సందేహం తెలిపారు- ఆంధ్రప్రదేశ్ శాసన సభలో అనుమతించబడుతున్నట్లు శ్రీ సుందరయ్య అన్నారు. సభ్యులు మళ్ళీ మూడోపరిశీలనలో అభిప్రాయాలు తెలుపవలసిందేగాని రెండో పరిశీలనలో వీలు లేదని ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు ఈసందేహాన్ని గురించి రేపు చర్చ జరుగగలదని స్పీకర్ ప్రకటించారు.

శాసనమండలికి ఎన్నికైన కాంగ్రెసు వారు

పి. సి. సి. అధ్యక్షుని అభినందనలు

హైదరాబాదు, జూన్ 20

స్థానిక సంస్థల అధికారుల నియోజకవర్గాల నుండి రాష్ట్ర శాసనమండలికి ఎన్నికైన కాంగ్రెసు అభ్యర్థుల్ని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జి. బ్రహ్మయ్య నేడు అభినందించారు. వారిని గెలిపించిన ఓటర్లకుఆయన ధన్యవాదాలు తెలుపుతూ ప్రజలకిచ్చిన వాగ్దానాల్ని పాటించడానికి కాంగ్రెసు నిలువగలదనివాగ్దానిచ్చారు.

ఈ ఎన్నికలసందర్భంగా కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసిన కాంగ్రెసువారినిగురించి కొన్నిఫిర్యాదులు వచ్చాయనీ ఈఫిర్యాదులపై విచారణజరిపి చర్యలు తీసుకోబడుతాయనీ కూడా శ్రీ బ్రహ్మయ్య అన్నారు.

ఆగస్టులో చిత్తూరు ఉపఎన్నిక

లోకసభకు చిత్తూరునియోజకవర్గం నుండిజరిగే ఉపఎన్నిక బహుశా ఆగస్టులో జరుగుతుందని తెలుస్తున్నది. ఇక్కడ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. జి. రంగాకు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ విశ్వనాథరెడ్డికి మధ్య నేరుగా పోటీఉంది. ఇదివరకేఈనియోజకవర్గంలో పర్యటించిన పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య తిరిగి జూలైలో వెళ్ళనున్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య, శ్రీమతి ఇందిరాగాంధీకూడా యీనియోజకవర్గంలో ప్రచారం చేస్తారని తెలుస్తున్నది. స్వతంత్రపార్టీతరపునరాజాజీయే వచ్చి ప్రచారంసాగించ గలరట. ఈ నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థినే కమ్యూనిస్టుపార్టీకూడా బలపరచదలచింది-

రాయకల్ కిష్టంపేట గ్రామాలలో అగ్ని ప్రమాదం

జగిత్యాల, జూన్ 20

జగిత్యాల తాలూకా రాయకల్ గ్రామములో ఈనెల 15వ తేదీరాత్రి స్థానిక పోలీసుపటేల్ శ్రీ గంగారావు గారి పశువుల కొట్టానికి అగ్ని ప్రమాదము సంభవించటము వల్ల కొట్టములో కట్టివేయబడిన అయిదు ఎడ్లలో మూడుఎడ్లు మంటలకు ఆహుతి అయినాయి- యింకా రెండు ఎడ్లు తీవ్రప్రమాదస్థితిలో వున్నవి. కొట్టములోనేవున్నెండు బండ్ల వరిగడ్డి, ఆరుబండ్ల జొన్నచొప్ప కూడా పూర్తిగా భస్మమైంది. సుమారు 6వేలరూ.ల ఆస్తినష్టము కలిగింది-

జగిత్యాల తాలూకా కిష్టంపేట గ్రామములో ఆదేరోజు రాత్రి శ్రీ ఆనుమల్ల వాసయ్యగారి బంగ్లా అగ్ని ప్రమాదము వల్ల కాలిపోయినది. ఈ బంగ్లాలో శ్రీ కందుకూరి నారాయణపటేల్ అద్దెకైయుంటున్నారు. వీరి సామానుకు ఏలాటి నష్టం వాటిల్లని కారణముతో యింటి యజమానికి రాయదారునికై, రాయదారుడు గ్రామస్థులపై అనుమానాస్పద ఆరోపణలు చేస్తూ పోలీసు అధికారులకు రిపోర్టు చేసినారు. పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ శాంతిగారు కిష్టంపేట గ్రామానికి వెళ్లి కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

నెహ్రూతో అమెరికా రాయబారి చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 20

అమెరికా రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ యీరాత్రి ప్రధాని నెహ్రూను కలిసి గంటసేపు చర్చలు జరిపాడు. గాల్‌బ్రేత్ వాషింగ్టన్ నుండి 18వ తేదీన తిరిగి వచ్చినతర్వాత శ్రీ నెహ్రూను కలవడం ఇది తొలిసారి. ఉభయులమధ్య మిగ్ విమానాల కొనుగోలు వ్యవహారం చర్చకు వచ్చినట్లు భావించబడుతున్నది.

గాల్‌బ్రేత్ తాను శ్రీ నెహ్రూతో ఏమి మాట్లాడినదీ తెలుప నిరాకరించాడు. గాల్‌బ్రేత్ మొన్నటిదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ దేశాయిని కూడా కలిశాడు.

అండర్ గ్రాడ్యుయేట్ దశలో ప్రాంతీయ భాషల్లో బోధన

మూడో ప్రణాళికాంతానికి యూనివర్సిటీల్లో అమల్లోకి రాగలదని కేంద్ర విద్యామంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 2

మూడో ప్రణాళికాంతానికి కనీసం అండర్ గ్రాడ్యుయేట్ దశలోనైనా యూనివర్సిటీ విద్య ఇంగ్లీషుకు బదులు ప్రాంతీయ భాషల్లో బోధించబడగలదని కేంద్ర విద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీ మాలి నేడు లోకసభలో సొంత బాధ్యతపై ఒక ప్రకటన చేశారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 60-61 సంవత్సర నివేదికను గురించి లోకసభలో జరిగిన చర్చకు జవాబిస్తూ శ్రీ మాలి యిందుకై అవసరమైన చర్యలు తీసుకోడం ప్రారంభమైందన్నారు.

బోధనా భాషగా అసలు ఇంగ్లీషును తొలగించరాదని ఒక సభ్యుడు కావించిన సూచనను శ్రీ మాలి నిరాకరించారు. సాధ్యమైనంత త్వరలో ప్రాంతీయ భాషల్లోనే యూనివర్సిటీ విద్యను బోధించాలన్న ప్రభుత్వ విధానాన్ని ఆయన పునరుద్ఘాటించారు.

చర్చను ప్రారంభిస్తూ శ్రీ మాలి చేసిన ప్రసంగంలో ప్రతి రాష్ట్రానికీ వీలున్నంత వరకూ ఒక ఫెడరేషన్ యూనివర్సిటీ ఉండాలన్నారు. చర్చలో మొత్తం 12 మంది పాల్గొన్నారు విద్యార్థుల్లో క్రమశిక్షణారాహిత్య సమస్య కూడా చర్చకు వచ్చింది. యూనివర్సిటీ విద్యార్థాయి పడిపోవడం, శాస్త్రీయ పాఠశాల కోర్సులు తీసుకొనే విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం కూడా చర్చ సందర్భంగా పేర్కొనబడింది.

పిప్ చల్లి అవి ఎట్లు చస్తయో చూడండి



బాంబె కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్.

సెంట్రల్ రైల్వే

నోటీసు

ప్రయాణీకుల సౌకర్యార్థం 1-7-1962 నుండి సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ స్టేషన్‌లో ఐస్ క్రీమ్ స్టాల్ కంట్రాక్టు నిర్వహించుటకు లోనఫైడ్ కంట్రాక్టర్లనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అగ్రిమెంటు నిబంధనలలో రైల్వే పాలక వర్గంచే నిర్ణీతమైన నోటీసు యిస్తూ రెండు సంవత్సరముల కాలంలో ఎప్పుడైన రద్దు పరచుటనుబట్టి యీ లైసెన్సు వుండును. ఐస్‌క్రీం స్టాల్ నిర్వహించుటకు రైల్వేపాలక వర్గంతో అగ్రిమెంటు నిబంధనలు: షరతులకు అతనన బద్ధుడై వుండవలెను

దరఖాస్తులు సీల్డు కవరులో వుంచి పైన "సికింద్రాబాద్ వద్ద ఐస్‌క్రీం స్టాల్‌కు దరఖాస్తు" అని పేర్కొని రిజిస్టర్ పోస్టు, తిరుగ రసీదుద్వారా, డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ కార్యాలయమునకు 25-6-1962 లోపు అందునట్లు పంపవలెను. దరఖాస్తులలో దరఖాస్తుదారుని పూర్తి పేరు, అడ్రసు మరియు మైనర్ ఐస్‌క్రీం తయారు చేయుటలో పూర్వానుభవం మరియు ఆర్థికస్థోమత మున్నగునవి పేర్కొనవలెను. దరఖాస్తుదారు నిమ్న జాతి, కొండతరగతులకు సంబంధించియున్న యెడల అట్టి వారు మేజిస్ట్రేట్ నుండి సర్టిఫికెట్ పొంది దరఖాస్తునెంట జతపరుచవలెను.

లైసెన్సుదారు లైసెన్సు కొరకు సంవత్సరమునకు రు. 700/- లైసెన్సు రుసుమును రైల్వేపాలక వర్గమునకు చెల్లించవలెను. అంగీకరింపబడిన లైసెన్సుదారు సెంట్రల్ రైల్వేతో అగ్రిమెంటు చేసుకోవలెను మరియు అగ్రిమెంటు నిబంధనలు, షరతుల ప్రకారంగా నిర్వహించుటకుగాను సెక్యూరిటీ డిపాజిట్ రు. 175/- చెల్లించవలెను. సికింద్రాబాద్ స్టేషన్‌లో స్టేషన్ సూపరింటెండెంటుచే చూపబడిన ప్రదేశములో లైసెన్సుదారు తన స్వంత కౌంటర్‌ను వుంచవలసియుండును.

మార్పునుబట్టి దిగువ ఛార్జీలు కూడా చెల్లించవలసి వుండును.

(ఎ) స్టాల్‌కు ఎలక్ట్రిసిటీ ఛార్జీలు.

(బి) కౌంటర్‌కు కేటాయించబడిన ప్రదేశమునకు కిరాయి.

నిబంధనలు, షరతుల వివరింపబడు అగ్రిమెంటు ఫారములను మహా కాపీలను డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్) సికింద్రాబాద్ కార్యాలయంలో పనిరోజులలో ఉ॥ 10-0 నుండి 1-0 గం. మరియు సా॥ 2-00 నుండి 5 00 గం. మధ్యన తనిఖీ చేసుకోవచ్చును.

ఎన్నికకై సిఫారసుకు ప్రయత్నించే యెడల అనర్హులుగా పరిగణింపబడును.

సీల్డుకవర్లను 26-6-62 మధ్యాహ్నం 15-00 గం. తెరువబడును మరియు దరఖాస్తుదార్లు అదే తేదీన వ్యక్తిగతమైన ఇంటర్వ్యూకు స్వంత ఖర్చుపై కార్యాలయములో హాజరుకావలెను.

దివాన్‌దేవిడి వద్ద

24-6 62 ఉ॥ 10- గం॥

గొప్ప వేలం అమ్మకం

పెద్దమొత్తములోగల రంగూన్ చెక్‌వుడ్ దూలములు, వాసములు తలుపులు, కిటికీలు, కరుగే చెడ్ జంక్ షీట్లు, ఐరన్ కమ్ములు, గర్డర్లు అనేక రకముల నిర్మాణపు సామాగ్రి. ఫర్నిచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్లు అనేక విధములైన గృహోపకరణ వస్తువులు.

28-6-62 శనివారం తనిఖీ.

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్

శుభకృత్ సం॥ జ్యేష్ఠ బ॥ చవితి
రా 12-58 శ్రవణం రా 10-49
ఊ వ 2-36 మొ॥ 4-7 వరకు
(శాలివాహన శకము: 31-3-1884)
21-6-1962 గురువారము

"వేదముల వలన నాకు నానాదరమును నాదమ్ము నను రెండును లేవేది కతంబుగ నడిగితొ నీదుతలంపెఱుంగునట్టి నేరమిగలదే".

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

21 జూన్ 1962

గురువారము

పాఠశాలలలో సదుపాయాలు

పాఠశాలలు తిరిగి తెరచుటతో ప్రవేశానికి విద్యార్థుల పరుగులాటలు ప్రారంభమైనవి. ప్రతిపాఠశాల ముందును విద్యార్థులు అధికసంఖ్యలో కన్పించుచున్నారు. ముఖ్యముగా ప్రైవేటు పాఠశాలలలోను, అందులోను క్రైస్తవ మిషనరీలు నడుపుచున్న పాఠశాలలలోను ప్రవేశించ వలెనని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విశేషప్రయత్నాలు గావించు చున్నారు. ఇందుకు కారణము ప్రైవేటు పాఠశాలలలో బోధనాస్థాయి హెచ్చుగా నుండుటయేనని చెప్పవచ్చును. మెట్రిక్ లేషన్ పరీక్షా ఫలితాలు యీ సత్యమును ఋజువుచేయుచున్నవి. ప్రభుత్వ విద్యాశాఖ యీ వాస్తవమును గుర్తించ వలసియుండును. కొంతకాలము క్రింద బోధనా స్థాయిని అభివృద్ధిచేయు సమస్యను పరిశీలించుటకు ఒక సంఘము నియమింపబడి యుండెను. ఆ సంఘము తనని వేదికను సమర్పించియుండవచ్చును. ఆనివేదికలోని సూచనలేవియో, అవి యేవిధముగా అమలుచేయబడినవో తెలియదు. ఈ విషయమై ప్రభుత్వ మొక ప్రకటన గావించిన బాగుండగలదు.

ప్రతి సంవత్సరము చాల మందివిద్యార్థులు పాఠశాలలలో ప్రవేశము దొరకక ఆశాభంగము పొందుట గత అనుభవము నిరూపించు చున్నది. ఈ పరిస్థితిని నివారించవలసి యుండును. ఈ సంవత్సరము పాఠశాలలు ప్రారంభము కాకముందే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారును, విద్యామంత్రి గారును గావించిన ప్రకటనలలో విద్యార్థులందరికిని ప్రవేశము దొరుకుటకు కావలసిన సదుపాయాలు చేయుట జరుగగలదని స్పష్టీకరించినారు. ఇది సంతోషకరమైన సంగతి. అందుచేత ఈ సంవత్సరము విద్యార్థులు ప్రవేశ విషయములో ఆశాభంగము పొందవలసిన పరిస్థితి రాదని మేము భావించు చున్నాము. అయితే ప్రభుత్వ పాఠశాలలలో బోధనాస్థాయిని గూర్చి ప్రజలలో తీవ్రసంతృప్తి వ్యాపించియున్నది. అందుచేతనే మేము పైన సూచించినట్లుగా ధనవంతులు, విద్యావంతులు, పలుకుబడిగలవారు ప్రైవేటు పాఠశాలలలో అధిక వ్యయ ప్రయాసల కోర్చి తమ పిల్లలను చేర్పించుచున్నారు. కావున ప్రభుత్వ విద్యాశాఖ వాస్తవ పరిస్థితి గుర్తించి పాఠశాలల బోధనా స్థాయిని అభివృద్ధిచేయుటకు గట్టి చర్యలను తీసికొనవలసి యుండును. అట్లు జరుగకపోయినచో యిప్పటికే పతనమైయున్న మనవిద్యాప్రమాణాలు మరింత దిగజారిపోయి దేశ భవిష్యత్తు అంధకారబంధురము కాగలదు. భావితరముల పౌరుల శిక్షణ విషయములో యేర్పాటులు సంపూర్ణముగాను, సక్రమముగాను జరుగవలసి యుండును.

ప్రస్తుత పాఠశాలల పరిస్థితిని పరిశీలించినపుడు మనకు కొన్ని సంగతులు గోచరించు చున్నవి. తరగతులలో ఒత్తిడి చాలయెక్కువగా నున్నది. నిర్ణీతసంఖ్య కన్నచాల యెక్కువ మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలోని తరగతులలో ఉండుట జరుగుచున్నది. ఇందువలన సక్రమ విద్యాభ్యాసమునకు ప్రతిబంధకము కలుగుచున్నది. తగిన విద్యా యోగ్యతలు గలిగిన ఉపాధ్యాయులు లేకపోవుటగూడ ప్రభుత్వ పాఠశాలలలోని బోధనాస్థాయి తృప్తికరముగా లేకపోవుటకు ఒక ముఖ్యమైన కారణమని చెప్పవచ్చును. పాఠశాలలకు కావలసిన సాధన సామగ్రిలేని పాఠశాలలు గూడ కలవని తెలియుచున్నది. పేరుకు మాత్రము బహుళార్థ సాధక పాఠశాలలుగా మార్పు చేయబడినప్పటికిని వీనికి కావలసిన పరికరాలు, అవసరమైన సౌకర్యాలు లేని పాఠశాలలు యెన్నియోకలవని మాకు తెలిసినది. ఇవన్నియును బోధనా ప్రమాణాల పతనమునకు కారణములని చెప్పుటకు యెటువంటి సందేహమును లేదు. విద్యార్థులకు ప్రవేశము కల్పించినంత మాత్రమున ప్రయోజనము లేదు. విద్యాభ్యాసమునకు కావలసిన సర్వ సౌకర్యములను సమకూర్చవలెను. ప్రభుత్వ విద్యాశాఖ యీ విషయములో పూర్తి శ్రద్ధను తీసికొని సమస్త సదుపాయములను గావించవలసి యుండును.

గడచిన కొన్ని సంవత్సరాలలో దేశమందంతటను, మన రాష్ట్రములోను విద్యా వ్యాప్తికై ప్రశంసనీయమైన ప్రయత్నాలు జరిగినవి. విద్యా వ్యాప్తి యిక ముందు గూడ యితోధికముగా అభివృద్ధి చెందవలసి యున్నది. వ్యాప్తిసంఖ్యకు మాత్రమే పరిమితము కాగూడదు; గుణమునకు గూడ వర్తించ వలసి యుండును. గుణము లేని సంఖ్యా బాహుళ్యము ప్రయోజనరహితమైనది. అందుచేత విద్యా ప్రమాణాల అభివృద్ధిని, భావితరముల క్రమశిక్షణను, విజ్ఞానస్థాయిని అభివృద్ధి చేయుటకు సంపూర్ణమైన కృషిని గావించ వలసి యుండును.

—

సీతానగర్ యువకమండలి గ్రంథాలయం

హైదరాబాదు, జూన్ 20

సీతానగర్ యువకమండలి గ్రంథాలయ పాలకవర్గానికై జరిగిన యెన్నికలలో నూతన అధ్యక్షులుగా శ్రీ ఎస్ గోపాల్ యెన్నికైనారు. ఈక్రిందివారు పాలకవర్గ సభ్యులుగా యెన్నికైనారు ఉపాధ్యక్షులు శ్రీ జి. సీతయ్య, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు వి. రాయుడు, వి. సత్తెయ్య.

—

ఇండియాకు నూరు మిలియన్ మార్కుల ఋణం

బోన్, జూన్ 20

భారత మూడవ పంచవర్ష ప్రణాళిక రెండవ సంవత్సరానికై పశ్చిమ జర్మనీ ప్రభుత్వం నూరు మిలియన్ మార్కుల వరకటి సౌకర్యాన్ని కల్పించ అంగీకరించింది.

ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ ఏజెంటు పదవి

తాత్కాలికమైనదేనని అసెంబ్లీలో ముఖ్యమంత్రిప్రకటన

హైదరాబాదు జూన్ 20

ఆంధ్రప్రదేశ్ తరపున న్యూఢిల్లీలో యేర్పాటు చేయబడ్డ ఏజెంటు పదవి తాత్కాలికమైనదని దాని కాలపరిమితి 1962 జూన్ తొమ్మిదవ తేదివరకేనని ఆ పదవిలో శ్రీ మాడప్ప అనే ఒక ఐ. ఎ. ఎస్. అధికారి నియమితులైనారని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు అసెంబ్లీప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వి. రాజగోపాల్ నాయుడు తెలియచేస్తూ ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ యేజెంటు నిర్వహించు అధికార విధులను (ఈ క్రింది విధంగా) పేర్కొంటూ శాసనసభలో ఒక ప్రకటన చేశారు,

ఢిల్లీలో ఏజంటు చేయుపనులు

కేంద్రప్రభుత్వంతో రాష్ట్రపు ఏజెంటు సన్నిహిత సంబంధాలు పెట్టుకొని తద్వారా అక్కడినుంచి రాష్ట్రమునకు ప్రణాళిక పథకాలకు సంబంధించిన సమాచారాన్ని యెప్పటికప్పుడు పంపుతుంటారు. ఈ విషయంలో యెలాంటి జాప్యం జరుగకుండా దీనిని గురించి కేంద్ర ప్రభుత్వమునకు అయన గుర్తు చేస్తూ వుంటారు ఢిల్లీలో జరిగే అధికారుల సమావేశాలలో యీ రాష్ట్రం తరపున యీయన ప్రాతినిధ్యం వహిస్తూ విదేశీ సాంకేతిక నిపుణుల బృందాల, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఢిల్లీకివచ్చినపుడు వారిప్రాముఖ్యమును గమనించి వారిని కలుసుకొని సంప్రదింపులు జరుపుట కద్దు. అఖిల భారత స్థాయికి చెందిన వివిధ సంస్థలు, కేంద్ర ప్రభుత్వం నిర్వహించే వివిధ కార్యక్రమాలపాలలో (రాజకీయ స్వవహారాలుమినహా) రాష్ట్రప్రభుత్వ ప్రతినిధిగా పాల్గొంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వశాఖలకు సంబంధించిన ఇతర విభాగాల వ్యవహారాలను అక్కడ ఆయన చూస్తూ వుంటారు.

విజయనగరం దాపులలో సిమెంటు ఫ్యాక్టరీ

శ్రీరామమూర్తి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి యిచ్చిన సమాధానంలో విజయనగరం సమీపంలో సిమెంటు ఫ్యాక్టరీ నిర్మించుటకు లైసెన్సు ఇవ్వబడిందని దాని నిర్మాణపు పని ఇంకా ప్రారంభం కావలసివున్నదనిచెప్పారు.

శ్రీ జి. రంగారావు అడిగిన ప్రశ్నకు ఆర్థిక సహకార శాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పిన జవాబులో 27 కోపరేటివ్ కలెక్టివ్ ఫార్మింగ్ సొసైటీలు యీ రాష్ట్రంలో పనిచేస్తున్నాయన్నారు. యీసంస్థలకు ద్వితీయపంచవర్షప్రణాళికాకాలంలో రాష్ట్రప్రభుత్వం ఋణంగాను సబ్సిడీగాను మొత్తం రూ 2,81756 లు ఖర్చుచేసిందని వివరించారాయన. కోపరేటివ్ ఫార్మింగ్ సొసైటీలకు చేయనంకల్పించిన ఆర్థిక సహాయం గురించి తేలనందున 1961-62లో వీటిమొత్తం యేమీఖర్చుపెట్టలేదని ఆర్థిక సహకారాల మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియచేశారు. ఈ సొసైటీలవల్ల 3.61 మందికి ప్రయోజనం చేకూరిందని ఆయన చెప్పారు.

పబ్లిక్ గార్డెన్సులోని హైదరాబాదు మ్యూజియం భవనాలలో సమకాలీన ఆర్టు పవిలియన్ నిర్మించే ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో వున్నదని విద్యామంత్రి శ్రీ పి వి జి. రాజు శ్రీ రాజగోపాల్ నాయుడుకు తెలియచేశారు.

యూనివర్సిటీ గ్రాంట్ల సంఘం జీతాల స్కేళ్ళను గురించి

చేసిన సిఫార్సుల ప్రకారం కాలేజీలలో పనిచేయు టీచర్లకు వేతనాలు యివ్వబడతాయని గత బడ్జెటు సమావేశంలో వాటి విద్యామంత్రిచేసిన ప్రకటనను గురించి ప్రభుత్వానికి తెలుసు ని ఆర్థికమంత్రి శ్రీ అంధోనిరెడ్డి ప్రశ్నకు యిచ్చిన జవాబులో పేర్కొన్నాడు. ఈ ప్రకటనదృష్ట్యా ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నదని, యూనివర్సిటీ గ్రాంట్ల సంఘం చేసిన జీతాల స్కేళ్ళు సిఫార్సుల ననుసరించి 1961 మార్చి 1 వ తేదీనుంచి ప్రభుత్వ అధీనకళాశాలల్లోను ప్రభుత్వఅధీనంలో లేనికళాశాలల్లోను పనిచేయు టీచర్లకు వేతనాలు ఇవ్వాలని ఉత్తర్వులు పంపటం జరిగిందని ఆయన వివరించారు-

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన దేవాదాయ ధర్మాదాయ సంస్థల చట్టాల యేకీకరణకు ముసాయిదాబిల్లు రూపొందించబడినదని అది ప్రభుత్వ పరిశీలనలో వున్నదని న్యాయసమాచార శాఖామంత్రి శ్రీ పి. వి- నరసింహారావు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు జవాబు చెప్పారు- ప్రభుత్వ పరిపాలన పూర్తిగానే అది అసెంబ్లీలో ప్రతిపాదించబడుతుందని ఆయన తెలిపారు-

—

సుహ్రావర్దీ విడుదల

కరాచి, జూన్ 20

సెక్యూరిటీ అథారిటీ ప్రస్తుతము డిటెన్షన్‌లో ఉన్న పాకిస్తాన్ మాజీ ప్రధాని సుహ్రావర్దీ త్వరలో విడుదల చేయబడుతాడని ఇక్కడ వదంతులు కలవు.

భారతదేశంలో మత్స్యపరిశ్రమ అభివృద్ధి

శాస్త్రీయ పద్ధతులలో వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, జూన్ 20

మూడువేల మైళ్ళనిడివైన భారతదేశపు కోస్తా ప్రాంతాలలో చేపలు పుష్కలంగా దొరుకుతాయి. కాని ఈ సంపదను పూర్తిగా వినియోగించుటము జరగటంలేదు. దేశంలో నివసించే పదిలక్షల పల్లెవారు బీదస్థితిలోను, వెనుకబడియున్నారు. కాని వంశపారంపర్యముగా వచ్చిన వారినైపుణ్యము కార్యదీక్షను ప్రదర్శిస్తూన్నప్పటికి, అందుకు తగిన ఫలితమును పొందలేకపోతున్నారు.

ప్రొద్దుపొడవకముందే వారు తమ నాటువడలను వేసుకొని ప్రతిదినము సముద్రంమీదకు బయలుదేరుతారు. రోజంతా శ్రమపడి దొరికిన చాపలతో తిరిగివస్తారు. ఆ చాపలను వెంటనే అమ్ముకోవలసిన అవసరంకూడా ఉంది. తగినన్ని ఏర్పాట్లు, శాస్త్రీయపద్ధతులు లేకపోవడంవల్ల మత్స్య సంపదను పూర్తిగా వినియోగించలేకపోతున్నారు.

మత్స్య పరిశ్రమను శాస్త్రీయపద్ధతులలో వ్యవస్థీకరించడం 1944 సంవత్సరములో ప్రారంభమైనది. చేపలను పట్టుకొనుటకు మరపడవలను, ఇతర అధునిక పరికరాలను ఉపయోగించి చేపల ఉత్పత్తిని పెంపొందించడానికి, పట్టుకున్న చేపలను నిల్వచేయడానికి కృషి జరిగింది. 1957 సంవత్సరంలో కొచ్చిన్‌లో కేంద్ర మత్స్య విజ్ఞానసంస్థ ఏర్పడింది. ప్రపంచ ఆహారసంస్థ ప్రవీణుల సహాయంతో ఆసంస్థ చేపలవలల నమూనాలను, వాటిని భద్రపరచడం, చేపలవల మేలురకం నమూనాలను తయారుచేయడంలో పరిశీలనలు జరిపారు వివిధరకాల చేపల పడవలకు అవసరమైన ఇంజిన్లు ఇతర యంత్ర పరికరాలను గురించికూడ పరిశీలన జరిగింది. ప్రోసెసింగు విభాగమును కూడ 1952 లో ఏర్పాటు చేశారు. చేపలనుపట్టుట, నిల్వచేయుట, రవాణాలకు సంబంధించిన సమస్యలు పరిశీలించడానికి ప్రపంచ ఆహారసంస్థకు చెందిన మత్స్య విజ్ఞానశాఖ అధిపతి పథకాలు తయారు చేశారు. మిగులు రేవలను పొదువుగా వినియోగించుకోటం, మత్స్య ఉత్పత్తులకు ప్రమాణాలు నిర్ణయించటం, ఈ ప్రోసెసింగు విభాగము పద్ధతులను అన్వేషించింది.

విస్తరణ విభాగం

పరిశోధనల ఫలితాలు పరిశ్రమలకు వినియోగపడుతూండాలి. అందుకని 1962 లో ఒకవిస్తరణ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఈ విభాగం పరిశోధనా ఫలితాలను పరిశ్రమలకు అందజేస్తూ, అవసరమైతే వాటిని వినియోగించుకుచేందుకు తగు సలహాలు ఇస్తూంది. చేపలు ప్రోసెసింగు, చేపల వేట పడవల నిర్మాణం-వీటికి సంబంధించిన మేలురకం పద్ధతులను రాష్ట్ర మత్స్యపారిశ్రామిక శాఖలకు, ప్రయివేటు వ్యాపారసంస్థలకు ప్రదర్శించి చూపారు. ఈ సంస్థలో ఇందుకు సంబంధించిన వివిధ రంగాలలో ఉన్నత శిక్షణకు సౌకర్యాలు కలిగించారు. ఈ సంస్థ సాధించిన కృషిలో ముఖ్యముగా చెప్పుకోతగినవి:- 25 అడుగుల నుండి 50 అడుగులు పొడువుగల చేపల పడవలకు అవి సమూనాలు రూపొందించడము, ఎండుచేపలను తయారు చేసే విధానాలను, వాటిని చాల నెలలవర్కు నిల్వచేసేందుకు తగు రసాయనికపదార్థాలను కనిపెట్టడము.

చేపల నిల్వ

ప్రస్తుతం ఈ సంస్థ చేపలను డబ్బాలలో నిల్వచేయడం, శీతలీకరణ సాధనాలలో వాటిని చెడిపోకుండా భద్రపరచడం, ఎండుచేపల తయారీ, ప్రోసెసింగుకు మేలిరకం పాధనాలు రూపొందించటంలో ప్రశ్రద్ధవహిస్తుంది. రెండవ పంచవర్షప్రణాళిక ఆఖరున మనదేశంనుంచి సుమారు 6 కోట్ల రూపాయల విలువైన చేపలు విదేశాలకు ఎగుమతి అయాయంటే ఈ సంస్థ చేస్తూన్నకృషి ఎంత ఫలప్రదమైనదో తెలుస్తూంది. తృతీయ ప్రణాళిక ఆఖరు నాటికి ఈ ఎగుమతుల విలువ పదికోట్ల రూపాయలదాక పెరుగుతుందని అంచనా.

ఆధునిక పరిశ్రమ

ఈ సంస్థ కార్యకలాపాలు పెరుగుతునే ఉన్నాయి. తదనుగుణ్యంగా ఈ సంస్థకూడ విస్తృతం కావలసిఉన్నది. బొంబాయిలో 1959 లో ఒక విభాగము ఏర్పాటు చేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో కాకినాడ వద్దను, గుజరాతు రాష్ట్రంలో వేరవాల్ వద్ద రెండు ఉపకేంద్రాలు ఏర్పాటుచేశారు. కాలికట్టులో ఒక ప్రోసెసింగు విభాగాన్ని స్థాపించారు. సముద్రతీర జలాలలోనున్న చేపలవేట సమస్యల గురించి పరిశీలన జరిపేందుకు తూర్పు కోస్తాలో మరో ఉపకేంద్రాన్నికూడ నెలకొల్పుతున్నారు. అనాదిలో అవ్యవస్థలోనున్న చేపలవేటను ఈనాడు ఆధునిక పరిశ్రమగా క్రమాభివృద్ధి చెందుతూవున్నది. ఇంతవరకు సముద్ర గర్భంలోనేయున్న ఈమత్స్య సంపద దేశప్రజలకు ఇప్పుడిప్పుడే అందుబాటులోకి వస్తూన్నది.

—

కంపెనీల చట్టం నిబంధనల ఉల్లంఘన

కంపెనీల రిజిస్ట్రార్ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 20

అనేక ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలు వాటి డైరెక్టర్ల బంధువులను నెలకు 500 రూపాయలపై జీతంగల ఉద్యోగాలకు 1956 కంపెనీల చట్టము సెక్షన్ 314లోని ఉపసెక్షను 1మేరకు కంపెనీలు అందు నిమిత్తము ప్రత్యేక తీర్మానము లేకుండానే నియమిస్తున్న సందర్భాలు తమ దృష్టికి వచ్చాయని స్థానిక కంపెనీల రిజిస్ట్రార్‌కు కార్యాలయము నేడొక పత్రికా ప్రకటనలో తెలియ చేసింది. ఆ ప్రకటనలో ఇంకా ఇలా ఉంది డైరెక్టర్లకు మామూలుగా ఇచ్చే ప్రతిఫలముగా జీతాలు తదితర రూపములో కంపెనీ ప్రత్యేక తీర్మానము లేకుండానే ముట్ట చెపుతున్న సందర్భాలుకూడ తెలియాయి. డైరెక్టర్లకు అట్టి ప్రతిఫలము ముట్ట చెప్పి ఆ సర్వాత అందుకు అనుమతి ఇస్తూ తీర్మానాలు చేయించడము జరుగుతున్నది. కంపెనీల చట్టములోని నిబంధనలకు ఆ చర్యలు అనుగుణంగా లేవు ఆ నిబంధనలు పబ్లికు ప్రయివేటు కంపెనీలు రెంటికీ వర్తిస్తాయి. ఆనిబంధనలను ఉల్లంఘించిన రోజునుంచే ఆ డైరెక్టరు పదవినుంచి వైదొలగడం, ఆ విధముగా తీసుకున్న డబ్బును ముదరా ఇవ్వడము జరగవలసి ఉంది. అందువల్ల పైచట్టము నిబంధనలను సక్రమముగా పాటించ వలసిందిగా పబ్లికు ప్రయివేట్ కంపెనీల మేనేజిమెంట్లను కోరడమైనది.

శ్రీ నిజలింగప్ప ఎన్నిక

శ్రీ జట్టి వర్గక అనుకూల్యం

బెంగుళూరు, జూన్ 20

మైసూర్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని జట్టి గ్రూపు రేపు జరుగవలసిన పార్టీ నాయకుని ఎన్నికలో తాము అనుసరించవలసిన విధానాన్ని గూర్చి చర్చించింది. పార్టీ సామరస్య పూర్వకంగా పనిచేయడానికిగాను నిజలింగప్ప ఎన్నిక ఏకగ్రీవంగా జరుగాలనే ఈ గ్రూపు నిర్ణయించింది ఈ నాయకత్వ ఎన్నికను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సంజీవరెడ్డి జరిపించగలడని భావించబడుచున్నది.

ఆఫెన్‌బాక్‌లో మూడు వేల మంది భారత మిత్రులు

మద్రాసులో బాల గ్రామానికి స్వచ్ఛంద సహాయ కార్యక్రమం

ఆఫెన్ బాక్, జూన్ 20

ఆఫెన్ బాక్ చిన్న పట్టణం. 8000 మంది యునక జన సంఖ్య కలది. అందరు ఏదో జీవనోపాధి చేసుకుంటున్నారు. వీరు ఇటీవలనిర్మింపబడ్డ నూతన భవంతుల్లో కాపురముంటున్నారు. అయితే ఈ చిన్న పట్టణం బయట ప్రపంచంతో ఎక్కువ సంబంధాలు పెట్టుకో లేదు. అంతర్జాతీయ వ్యాపార కేంద్రం కూడ కాదు. అయినా అందులో మీరూ వంతులు భారతీయులతో సఖ్యతా సంబంధాలు పెట్టుకొని స్నేహ భావంతో మెలగుచున్నారు. ఆఫెన్ బాక్ వాసులు మద్రాసు ప్రాంతంలోని అనాథ బాలురకుద్రవ్యసహాయంచేయ మొదలిడిం-ది-

ఈ ఆర్థిక సహాయానికి మూలం 1959లో ప్రొటెస్టెంటు క్రైస్తవ మిషనువారుప్రారంభించిన "లోకానికాహారము" అనే విజ్ఞప్తి ఆరంభమైంది. పూజెల్ అను ఫాదరి విజ్ఞప్తినోప వ్యాసం 8000 మందిని ఆకర్షించింది. ప్రపంచంలో అనేక చోట్ల ఆకలిబాధను తీర్చాలని ఆఫెన్ బాక్ వాసులు తీర్మానించుకొని విరాళాలు సేకరించి పంపారు. దానితో ఆగలేదు. ఆ సమయంలోనే ఆఫెన్ బాక్ వర్తకుడొకాయన భారత దేశాన్ని దర్శించి తిరిగి వెళ్ళినప్పుడు అతని పర్యటనానుభవాలు అందరికీ చెప్పుతూ మద్రాసు ప్రాంతంలోని "బోయిస్ టౌన్"ను గూర్చి పేర్కొన్నాడు. వెంటనే ద్రవ్యాల్ని సేకరించి పంపారు.

"బోయిస్ టౌన్" డైరక్టరు కృతజ్ఞత తెలియపరుస్తూ సంతోషంతో ఉత్తరం వ్రాసేడు- ఆఫెన్ బాక్ ద్రవ్య సహాయంతో దుస్థితిలో నున్న బాలలకు ఆహార వస్త్రాలు కొనడానికే గాక విద్య గడపడానికి కూడా ఉపయోగ పడిందని పేర్కొన్నాడు. "బోయిస్ టౌన్"లో ఉన్న 150 మంది, రోజు స్కూలుకు వచ్చి చదువుకొనే మరొక 200 మందికి ఆహార, విద్యా సదుపాయాలు కలిగాయన్నాడు. పెద్ద వారైన తర్వాత జీవనోపాధి చేసుకోడానికి వారికి పరోక్ష చేతినని కూడ పేర్కొన్నాడు. మద్రాసు నుండి వచ్చిన ఉత్తరాలు ఆఫెన్ బాక్‌లోని ప్రతి ఇంటికి పంపి వారివద్ద నుండి వివరాలు సేకరించ బడ్డాయి. ఇటీవలనే "బోయిస్ టౌన్" లోని పిల్లలు ఎలా ఉంటారో వారి పోటోలు కూడ తెలియ జేయడానికి పోటోలు కూడ పంపారు. సుమారు 700 మంది బాలలకు వసతి ఏర్పాట్లు విస్తరణ కార్యక్రమం చూచి ఆఫెన్ బాక్ వాసులు ఆశ్చర్య పోయారు.

—

న్యూఢిల్లీ, జూన్ 20

శ్రీ ప్రజ్ఞిస్లా ఓగ్రాడ్జిన్స్కి భారత దేశంలో పోలెండు రాయబారిగా నియమితులయ్యారని విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో వెల్లడిచేసింది.

టిబెట్‌తో వాణిజ్యం రద్దుఫలితాలు

36 వందల వర్తకులు నష్టపడ్డారని లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 20

టిబెటులో వాణిజ్య సౌకర్యాల రద్దువల్ల దాదాపు 36 వందల భారతీయ వ్యాపారస్తులకు నష్టం కలిగిందని లోకసభలో విదేశ వ్యవహారాల ఉపమంత్రి దినేశ్ సింగ్ తెలిపారు.

హేమ్‌రాజ్ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ 36 వందల భారతీయ వ్యాపారస్తులలో చిన్నచిన్న వ్యాపారస్తులు గూడా కలరని వీరు శాపూర్తిగా టిబెట్‌లో జరిపే వాణిజ్యం పైననే ఆధారపడిలేరని శ్రీ దినేశ్ సింగ్ తెలిపారు భారతీయ వ్యాపారస్తులు టిబెటులో వదలి వచ్చిన ఆస్తిపాస్తుల వివరాల ప్రభుత్వం సేకరిస్తున్నదని గూడా వీరన్నారు.

భారతీయ వ్యాపారస్తుల ప్రయోజనాల రక్షణకు భారత ప్రభుత్వం చేసిన కృషి ఫలించలేదని అయినా ప్రభుత్వం చైనాను ఈ వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని పూర్తిచేసుకొని ఆస్తుల విక్రయించుకొని వచ్చే సౌకర్యాన్ని కలిగించాలని కోరిందని దినేశ్ సింగ్ చెప్పారు. ఈ వ్యాపారస్తులకు నష్టపరిహారం ఇచ్చే ప్రతిపాదన భారత ప్రభుత్వం ముందు ఏమీలేదని ఐతే రాష్ట్ర ప్రభుత్వాలు వీరి పునరావాసానికోర్చదగలవనివివరించారువీరు.

శ్రీ కె. సుందర రామారావు అభ్యర్థిత్వం

తెలంగాణాతూర్పుఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లకు ఒక అభ్యర్థన

హైదరాబాదు, జూన్ 20

రాష్ట్రఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు ఈమధ్య తమను సమావేశపరచడముపై శ్రీయుతులు జి.ముక్తారెడ్డి కె రామచంద్రారెడ్డి. కె. లక్ష్మారెడ్డి, కె. రాఘవరెడ్డి, వి. సుబ్బారావు ఒక పత్రికాప్రకటనలో ఇలా తెలుపుకున్నారు:-

కార్యవర్గానికి ఎన్నికయిన సభ్యుల తొలగించేహక్కు ఉపాధ్యాయ సంఘ నియమావళిని అనుసరించి స్టేట్ కౌన్సిల్‌కు మాత్రమే ఉన్నదికాని అధ్యక్షునికిలేదు. శాసన మండలికి ఉపాధ్యాయ నియోజకవర్గ ప్రతినిధిని ఎన్నుకోవలసిన సమయములో ఉపాధ్యాయ ఓటర్లపై ఒత్తిడి తేవడానికిగాను ఇట్టి పద్ధతులు అనుసరింపబడుతున్నవి. తెలంగాణా తూర్పు ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు ఈ అంశాన్ని గమనించి శ్రీ కె సుందరరామారావు అభ్యర్థిత్వాన్ని బలపరచవలసిందిగా కోరుతున్నారు.

అల్వారావుపేట సమితి ప్రారంభోత్సవం

ఖమ్మం జిల్లాకలెక్టర్ చే

ఖమ్మం, జూన్ 20

ఖమ్మంజిల్లా కలెక్టర్ శ్రీ ఆం. అనదుల్లాసయ్యద్

చైనీయుల భారత వ్యతిరేక చర్యలు

మరో ఇద్దర్ని వెళ్ళిపోవలసినదిగా ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 20

న్యూఢిల్లీలోని ఒక చైనీస్ రెస్టారెంట్ స్టేవార్డు ఆయాట్ మింగ్ అతని భార్యను వారి భారత వ్యతిరేక చర్యలకు అవాంఛనీయ వ్యక్తులుగా పరిగణించి భారత ప్రభుత్వం ఈ దేశం నుండి వెళ్ళిపోవలసిందిగా ఉత్తర్వు చేసింది. వీరిని కలుపుకొని భారత రాజధాని నుండి వెళ్ళిపోవలసినదిగా కోరబడిన చైనీయులు ఏడుగురు.

బాంబే కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్.

మూడవ ప్రణాళికలో అభివృద్ధి కార్యక్రమాలు

అమలునకు కేటాయింపులు

ప్రణాళికల మంత్రి అసెంబ్లీలో వివరణ

హైద్రాబాదు, జూన్ 20

నిన్న రాష్ట్రీయ అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయములో శ్రీ లోకేశ్వర రావు అడిగిన ప్రశ్నకు ప్రణాళికల మంత్రి డా॥ యం. చెన్నారెడ్డి యిచ్చిన సమాధానములో 3వ పంచవర్ష ప్రణాళికా కాలంలో వ్యవసాయ కార్యక్రమాలకు మొత్తం రూ-4248లక్షలు, సహకారం, సమాజాభివృద్ధి కొరకు రూ-9257 లక్షలు, నీటివనరులు, విద్యుచ్ఛక్తి పథకాలకు రూ-14117 లక్షలు, పరిశ్రమలు గనులనిమిత్తం రూ.1878 లక్షలు, రవాణా కమ్యూనికేషన్‌లకు రూ-1156 లక్షలు. సాంఘిక సేవా కార్యక్రమాలకు రూ. 5551 లక్షలు (ఆంధ్రాప్రాంతం) చిల్లరపద్దుల నిమిత్తం రూ 293 లక్షలు కేటాయించబడ్డాయన్నారు. ఈ కేటాయింపుల మొత్తం రూ. 30500 లక్షలని వీటిలో ఆంధ్ర ప్రాంతానికి రూ, 18665.81 లక్షలు, తెలంగాణా ప్రాంతానికి రూ.11834.19 లక్షలు ప్రత్యేకించటం జరిగిందని ఆయన తెలియజేశారు.

రావల్పిండిలో సాండిస్

రావల్పిండి, జూన్ 20

ఢిల్లీనుండి ఇక్కడికి రెండు రోజుల క్రితం పై బిటిష్ కామన్వెల్తు సంబంధాల కార్యదర్శి డంకన్ సాండిస్ వచ్చారు.

వీరు ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌ను పాక్ మంత్రిమండలి సభ్యులను కలుస్తారు.

హైదరాబాదు-ఎ

22 జూన్ శుక్రవారం

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తెలుగు వార్తలు, 7-15 గాంధీమార్గము, 7-30 టి. ఎస్. చంద్రశేఖర్: వేణువు, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ రాగబహార్, 8-45 పత్రికా సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 స్త్రీ సంసార్ (హిందీ), 1-30 పై. సత్యనారాయణ్: నికార్, 1-50 తెలుగు వార్తలు, 2-00 హైద్రాబాద్ రిలే, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ రిలే, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక పత్రికటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తెలుగు వార్తలు, 7-15 గాంధీవర్గ (ఉర్దూ), 7-30 కర్ణాటక సంగీత కచేరి (మదరాసునుండి రిలే), 8-55 పార్లమెంటులో నేడు, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 నాటిక (విజయవాడనుండి రిలే), 9-45 సుధ నాటిక (ఉర్దూ) (టాగూర్ నవల నాదారంగా), 10 15 పై సత్యనారాయణ్: నికార్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ రిలే, 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ రిలే, 8-45 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైద్రాబాద్ ఎ రిలే 1-00 గాత్ర కదంబం, 1-30 హైదరాబాదు ఎ రిలే, 2-00 టి. ఎస్ చంద్రశేఖర్: వేణువు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

(60.12 మీ (4990 కిలోసై)

[illegible] గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ రిలే, 9-00 ఆం-వా, 9-15 నీహారిక-వాద్య కృతులు: ఆకాశవాణి కళాకారులు 9-30 హైద్రాబాద్ ఎ రిలే, 9-45 మనశ్శాంతి వరదరాజన్ పి. కుప్పుస్వామి: వయొలిన్ పుచ్చా సుబ్బారావు: మృదంగం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, 6-35 భక్తి రంజని: (హైద్రాబాద్ నుండి రిలే), 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తెలుగు వార్తలు, 7-15 గాంధీ మార్గము, 7-30 హైదరాబాదు ఎ రిలే, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వి. లక్ష్మీనరసమ్మ: వీణ, 1-30 బృందగానం, 1-50 తెలుగు వార్తలు, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానికపత్రికటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత కచేరి (మదరాసునుండి రిలే) 8-55 పార్లమెంటులో నేడు, 9-00 ఆం-వా, 9-15 వయొలిన్ పై రాగ ప్రస్తారం, 9-30 రావణ ఆశీర్వాదం (నాటిక) రచన: పాంచాలి, 9-45 వాసా కృష్ణమూర్తి: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

పంచాయతుల భవన నిర్మాణాలు

60-61 లో బాదాపు 4 న్నర లక్షలు మంజూరు

హయిదరాబాద్ జూన్ 20

రాష్ట్రంలోని మేజర్ - మైనర్ పంచాయతులకు 1960 - 61 లో కార్యాలయ భవనాల నిర్మాణము నిమిత్తం రు. 448326 లు మంజూరైనట్లు రాష్ట్రశాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్లానింగ్ మంత్రి శ్రీ చెన్నారెడ్డి తెలిపారు.

80 గ్రామాలకు సంబంధించి కర్నూలు జిల్లాకు ఎక్కువ కేటాయింపు - రు- 145434 లు - లభించాయని గుంటూరు జిల్లాకు రు. 64350. పశ్చిమ గోదావరి జిల్లాకు రు 49300. మహబూబ్‌నగర్ కు రు. 41100. నిజామాబాద్ జిల్లాకు రు. 38830 లు, తూర్పు గోదావరికి రు. 28750లు లభించినట్లు కూడా మంత్రి వివరించారు.

కర్నూల్లో శ్రీ సంజీవయ్యకు ఘనస్వాగతం

కాంగ్రెసు అధ్యక్షునికి పౌరసన్మానం

కర్నూలు, జూన్ 20

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యకు నిన్న కర్నూలు రైలు స్టేషనులో ఘన స్వాగతం ఇవ్వబడింది వేలాది పౌరులు స్టేషనుకువచ్చి శ్రీ సంజీవయ్యను పూలహారాలతో ముంచెత్తారు.

వెంటనే కాంగ్రెసు అధ్యక్షునికి కర్నూలు మున్సిపల్ కౌన్సిల్ వారు పౌరసన్మానం జరిపారు.

24 సంవత్సరాల క్రితం శ్రీ సంజీవయ్య ఎస్. ఎస్.ఎల్.సి, చదివి ప్యాసైన పాఠశాల ఆవరణలోనే నేడుపౌరసన్మాన సభ జరిగింది.

స్వాగత పత్రములో "కాంగ్రెసు అధ్యక్ష పదవికి మీ ఎన్నిక రాజకీయ సమగ్రతకు సంస్థాగత వ్యవహారాల దక్షతకు నిదర్శనం కర్నూలు నగరానికే ఒక గౌరవం" అని పేర్కొనబడింది.

సమాధానమిస్తూ శ్రీ సంజీవయ్య కాంగ్రెసు ప్రతిష్ఠను మరింత చేట్లుజాను సాయశక్తులా పనిచేస్తానన్నారు.

68 జతల ఎడ్లు పూన్చిన రథంపై శ్రీ సంజీవయ్యను బురుజు వరకూ ఊరేగించారు- అక్కడ జరిగిన బహిరంగసభలో కూడా ఆయన ప్రసంగించారు.

మచ్లీపట్నం- గుంటూరు మధ్య మిక్సెడ్‌గేజ్

నిర్మించాలని శ్రీ భక్తవత్సలం విజ్ఞప్తి

హైద్రాబాద్, జూన్ 20

గుంటూరు మచిలీపట్నం మధ్య మిక్సెడ్ గేజ్ రైలుమార్గము నిర్మించవలసిన అవసరాన్ని పేర్కొంటూ నేషనల్ హార్బర్ బోర్డు సభ్యులు, సిటిజన్సు నేషనల్ సర్వీసు లీగ్ కార్యదర్శి శ్రీ భక్తవత్సలం ఒక ప్రకటన చేశారు.

నేషనల్ హార్బర్ బోర్డు యీసమస్యను పరిశీలించి మచిలీపట్నం (ఓడ) రేవు భవిష్యత్తు అభివృద్ధికి యీమిక్సెడ్ గేజ్ రైలుమార్గము దోహదం చేయగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసినట్లు వివరించారు.

గుంటూరు - మచిలీపట్నం నగరాల మధ్య ఉన్న మీటర్ గేజ్‌ను తొలగించకుండా మిక్సెడ్ గేజ్ [illegible] లకు ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేస్తూ ఇప్పుడున్న మీటర్ గేజ్ మచిలీపట్నం నుంచి మార్కాపురం వరకు విస్తరించి ఉన్నదని ఈ మార్గాన బస్సులు కాలమునా జరుగుతున్న సరుకుల ఎగుమతిదిగుమతులు (ప్రాముఖ్యాన్ని) గురించి ఆయన ప్రస్తావించారు.

భారతదేశంపై పాక్ విషప్రచారం

పాక్ జాతీయ శాసనసభలో ప్రసంగాలు

రావల్పిండి, జూన్ 20

త్రిపురామండి తూర్పు పాకిస్తాన్‌లోని కోమిల్లా జిల్లాకు ముస్లిం శాంతికులు అధికసంఖ్యలో వస్తున్నారని ఈ శాంతికులు రాకవల్ల ఏర్పడిన పరిస్థితిపై పాక్ జాతీయ శాసనసభలో వాయువాతీర్మానం ప్రతిపాదింపబడగా ఆ తీర్మానంమీద మాట్లాడుతూ పాక్ విదేశాంగమంత్రి మహ్మదలీ మరికొందరు భారతదేశంమీద తమకుగల విద్వేషాన్నంతా వెళ్ళగ్రక్కారు. ఇండియా తమ దేశములోగల ముస్లింలను వెళ్లగొట్టడానికి చట్టబద్ధంగా ప్రయత్నిస్తున్నదని వీరు ఆరోపించారు.

.....

3 టైపురైటర్లతో సహా యిద్దరు పాత నేరస్తులు అరెస్టు

నాందేడులో, హైద్రాబాదు పోలీసు అధికారులచే

హైద్రాబాదు, జూన్ 20

జంటనగరాలలో 8 టైపురైటర్లను దొంగిలించిన యిద్దరు పాతనేరస్తులను నాందేడులో హైద్రాబాదు సెంట్రల్ రైల్వేస్టేషన్ పోలీసు అధికారులు అరెస్టుచేసి చోరీసొత్తును (టైపురైటర్లను) స్వాధీనం చేసుకొన్నారు

రాకపోకలు

(ప్రణాళికలు, పంచాయతీరాజ్ శాఖల మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి జూన్ 24వ తేదీ సాయంత్రం 6-45 గంటలకు విమానంలో ఢిల్లీకియలుదేరి వెడతారు ఆయన 27వ తేదీ ఉదయం 9-45 గంటలకు హైద్రాబాదు తిరిగి వస్తారు.

ఇండియాలో అమెరికా రాయబారి శ్రీ, జాన్ కె. గాల్‌బ్రెత్ జూలై 2వ తేదీ సాయంత్రం హైద్రాబాదుకు రానున్నారు. ఆయన జూలై 8వ తేదీ మధ్యాహ్నం ఢిల్లీకి బయలు దేరివెడతారు.

శస్త్రచికిత్స-ఆధునిక వైద్యం

ఒకోకసారి మానసిక వైద్యమే వ్యాధిని నివారిస్తుంది

న్యూయిన్, జూన్ 20

సుమారు ముప్పైఏళ్ళక్రితం మధ్య యూరపులో క్రిమిక అంటువ్యాధి ప్రబలి ప్రజలను కలవరపెట్టింది. ఆకాలములో క్రిమికను శస్త్రచికిత్సద్వారా గురిచేయడము కొంత సాహసముతో కూడినపని అయినా సంపన్నులు సరాసరి శస్త్ర వైద్యము పొందడము పరిపాటిఅయింది

ఆనాటి నరదా రోగము నేడు మరల పొడసూపడము మొదలు పెట్టింది. అయితే రోగ లక్షణాలలో మాత్రము కొంత తేడాఉంది వాడు మొదటి ప్రపంచయుద్ధపు ఆందోళన క్రిమిక అంటువ్యాధి ప్రబలేటట్టు చేసింది నేడు పరమాణు యుద్ధప్రమాదము ప్రజలను కలవరపెట్టి అనేక రోగాలు, ఆందోళనలు ప్రబలేటట్టు చేస్తున్నది ఆందోళన రోగాల వల్ల బాధపడే వ్యాధిగ్రస్తులంతా శస్త్రచికిత్స చేయించుకుంటే నయమైపోతుందని భ్రాంతిపడుతున్నారు. ఈ రోగులంతా ఏమో ఊహించుకుని రోగలక్షణాలు చెబుతున్నారు. ఎంత అరిచేరిన వైద్యుడయిన రోగికి వెంటనే శస్త్ర చికిత్స అవసరమనే అంత భ్రాంతి కలిగిస్తున్నారు. కాని చివరకు వైద్యపరీక్ష అంతా అయ్యేసరికి రోగికి శారీరక వ్యాధి ఏమీ ఉండదు సరికదా పూర్ణారోగ్యవంతుడుగా ఉంటాడు.

పై కారణాలవల్ల శస్త్రవైద్యము అవసరమని నిర్ణయించే ముందు రోగుల్ని మానసిక వైద్యుని సంప్రతించమని సలహానిస్తారు. ఇటీవల మ్యూనిచ్ నగరములో జరిగిన 79 వ శస్త్ర వైద్య మహాసభకు విచ్చేసిన నిపుణులు చాలమంది ఈ విషయంపై చర్చలు జరిపారు- కీల్ విశ్వవిద్యాలయానికి చెందిన నాడీమండల సంబంధ వ్యాధి నిరోధక కేంద్రానికి డాక్టరు జి- స్టోరింగ్ డైరెక్టరు- స్టోరింగ్ కూడ పై తెప్పిన సమావేశములో పాల్గొన్నాడు- ఆయన ఒక విచిత్రమైన విషయం సదస్యులకు చెప్పారు. ఒక యువకుడు ఎనిమిదేళ్ళలో 74 అనుపత్రులలో 850 రోజులు గడిపి 12 సార్లు శస్త్రచికిత్సకు గురియయ్యాడంట నిజానికి ఆ యువకుడు శారీరకముగా పిడుగులాగున్నాడు !! ఈ యువకుని విషయములో యథార్థ విషయమేమిటంటే [illegible] జీవనము- [illegible] శాలం గడిపాడు- వాస్తవిక పరిస్థితులనుండి తప్పించుకోడానికి అనేక రోగాలతో బాధపడుతున్నట్టు ఊహించుకొనేవాడు- వ్యాధినివారణకు శస్త్రచికిత్స అవసరమని ఇతరులు కూడా నమ్మేట్టు బాధపడేవాడు-

డా॥ స్టోరింగ్ చెప్పిన గాథల్లాంటి కథలు ఇంకా అనేక మంది సమావేశమైన వైద్యులు చెప్పారు- ఏదో మానసిక వ్యాకులతవల్ల బాధపడుతూ రోగాలున్నాయని ఊహిస్తారు. దొంగజబ్బుతో ఉన్న వారికి శస్త్రచికిత్స జరిగిన తరువాత కూడ మరల అజబ్బు అదేచోట ఉన్నట్లే బాధపడతారు- ఇంతకీ ఇట్టి ఊహా రోగాలు పొత్తికడుపు ప్రాంతంలో మాత్రమే ఉన్నట్టు బాధ పడడము వింత- మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ప్రబలినట్లే రెండవ ప్రపంచ యుద్ధం తరువాత కూడా ప్రబలడము మరొక వింత- అయితే కొంతమంది వ్యాధిగ్రస్తులు మానసిక వైద్యుల్ని సంప్రతించి అదనులో వైద్యసలహా పొంది సుఖపడుతున్నారు-

"నిజానికి ఏ స్త్రీ, పురుషుడు కూడ తనకు మానసికవ్యాధి ఉన్నట్లు ఒప్పుకోరు- సరిగదా ప్రమాదకరమైన శస్త్ర చికిత్స పొందడానికి మాత్రం సిద్ధపడతారు"- అని డాక్టరు స్టోరింగ్ అన్నారు- దీనికి కారణము కాను మానసికంగా సరిగానే ఉన్నానని ఏదో అసాధ్యమైన రోగముతో బాధపడుతున్నట్లు బయట ప్రపంచానికి చాటుతారు.

—...

ఆఫ్ఘానిస్థాన్‌కు యు.ఎస్. సహాయం

లభించగలదని స్టేటు డిపార్టుమెంటు ప్రకటన

వాషింగ్‌టన్ జూన్ 20

ఆఫ్ఘనిస్థాన్ ఆర్థికాభివృద్ధి ఆదేశం కోర్కెపై యునైటెడ్ స్టేట్సు ఆర్థిక సహాయాన్ని చేయగలదు

యు, ఎస్. స్టేట్ డిపార్టుమెంట్ చేసిన ఒక ప్రకటనలో కాము ఇవ్వదలచిన సహాయాన్ని గూర్చి కాబుల్‌లోను వాషింగ్‌టన్‌లోను పరిశీలించడం జరుగుతున్నదని తెలుపబడింది.

ఈమధ్య ఆఫ్ఘనిస్థాన్ 350 మిలియన్ డాలర్ల యునైటెడ్ స్టేట్సు నుండి కోరింది ఇంత పెద్ద మొత్తాన్ని యు ఎస్. ఇవ్వగలిగినా లేకపోయినా అసలు సహాయపడాలనే ఉద్దేశ్యాన్ని మాత్రం కలిగి ఉన్నది. ఆఫ్ఘనిస్థాన్ రెండవ పంచవర్షప్రణాళికకు 7వందల మిలియన్ డాలర్లు కావాలి. దీనిలో 200 మిలియన్ డాలర్ల సోవియట్ ప్రభుత్వం ఆఫ్ఘనిస్థాన్‌కు ఇవ్వగలదు.

పాకిస్తాన్‌కు సంపూర్ణ ప్రజాస్వామ్యం

కావాలని నిరంకుశత్వం నశించాలని లాహోర్‌లో నినాదాలు

రావల్పిండి, జూన్ 20

నలుబది నాల్గు మాసాల మార్షల్ లా పాలన తర్వాత లాహోర్‌లో జరిగిన తొలి బహిరంగ సభలో పాకిస్తాన్‌లో సంపూర్ణ ప్రజా స్వామ్యాన్ని నెలకొల్పాలని మార్షల్ లా మరియు సెక్యూరిటి ఆక్టుకింద నిర్బంధంలో ఉంచబడి డిటెన్యూల వెంటనే విడుదల చేయాలని ప్రాథమిక హక్కులను వయోజన ఓటింగ్ పద్ధతిని పునరుద్ధరించాలని కోరబడింది

ఈసమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదింపబడిన తీర్మానంలో ఈ డిమాండ్లన్నీ చేయబడినవి. సభకు 50వేల ప్రజలు హాజరయినారు. నిరంకుశత్వం నశించాలని సంపూర్ణ ప్రజాస్వామ్యం కావాలని నినాదాలు చేయబడినవి, పలువురు ఈస్పీకర్లు ప్రాథమిక ప్రజాస్వామిక ముఖ్యమని విమర్శించారు, ఇవి ప్రాంతీయ మరియు జాతీయ శాసనసభలకు సభ్యులు ఎన్నుకునే విధానాన్ని విమర్శించారు.

—

ఇండియా- ఆఫ్ఘానిస్తాన్‌ల మధ్య సరుకుల రవాణా

విమానాల నడుపడానికి బ్లాక్ మార్కెటు రేట్లు

న్యూఢిల్లీ, జూన్ 20

ఇండియా - ఆఫ్ఘానిస్తాన్‌ల మధ్య సామానును చేరవేయడానికి విమానాల నడుపడానికి బ్లాక్ మార్కెట్ రేట్లు చార్జీ చేయబడుతున్నాయని తమకు నిర్దిష్టమైన ఫిర్యాదులేవీ రాలేదని నేడు లోకసభలో పౌర విమాన యాన ఉపమంత్రి అహ్మద్ మొహియొద్దీన్ తెలిపారు. ఇట్టి ఫిర్యాదులు వార్తాపత్రికలో వార్తలు ప్రభుత్వ దృష్టికి అందినవని వీరు ఎస్. ఎస్. దాస్ వేసిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఎక్కువ రేట్లకు విమానాలు నడుపబడుతున్న కేసులప్రభుత్వ దృష్టికి తెచ్చిన తగు విచారణ జరుపబడుతుందని శ్రీ అహ్మద్ మొహియొద్దీన్ సూచించారు.

ఇండియా - ఆఫ్ఘానిస్తాన్‌ల మధ్య భూమార్గము మూసివేయబడిన తరువాత సామాన్ల విమానాల ద్వారా పంపడము హెచ్చిందని, విమానాల ద్వారా సామాగ్రి రవాణాకై ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ ఎయిర్ ఇండియా ఇతర నాన్ షెడ్యూల్డు ఆపరేటర్లు అదనముగా విమానాల నడుపవలసి వస్తున్నదని అహ్మద్ మొహియొద్దీన్ వివరించారు

యు. ఎస్. అణుపరీక్షలు

వాషింగ్‌టన్, జూన్ 20

పసిఫిక్‌లో క్రిస్టమస్ దీవుల వద్ద మరో మధ్యస్థపు అణు సాధనాన్ని పేల్చిచూచింది. ప్రస్తుతం యు. ఎస్. సాగిస్తున్న అణుపరీక్షలలో ఇది 21వది.

షెడ్యూల్డు కులాలు తెగల సంక్షేమం

జులైలో రాష్ట్ర మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 20

షెడ్యూల్డు కులాలు తెగల సంక్షేమాన్ని చూచే రాష్ట్రమంత్రుల సమావేశాన్ని ఢిల్లీలో జులైనెలలో కేంద్ర హోంమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి ఏర్పాటు చేస్తున్నారు ధేబర్ కమిషన్ నివేదికదృష్ట్యా ఈ కులాలు తెగల సంక్షేమ కార్యక్రమాలు పరిశీలించబడి తగు నిర్ణయాలు తీసుకోబడుతవి-

హాస్టళ్ళ వసతి రాలపై పార్లమెంటు సభ్యుల సలహా కమిటీ సమావేశంలో శ్రీ శాస్త్రి ఈ విషయాన్ని వెల్లడిచేశారు.

నేడే చూడండి!

దక్కని కథా సంవిధానంతో మిరుమిట్లు గొలుపు సెట్టింగులతో ఏ విదేశ చిత్రమునకు తీసిపోనంత అద్భుతంగా తీయబడిన చిత్రం.

దేవి ఫిల్మ్స్ వారి:

ముసిపించే ముప్పులు

పూర్తి టెక్నికలర్ తెలుగు చిత్రం

నిర్మాత, దర్శకుడు: ఎమ్. వి. రామన్

కా॥ సావిత్రి, జెమినీగణేశన్, కుచలకుమారి, కుమారిమణి, సారంగపాణి.

దీపక్ మహల్

హైద్రాబాద్

చిత్రా- నిజాంద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

—నవయుగ విడుదల.

6వ మహత్తర వారం

మీకు, మీ కుటుంబములకు మంచి వినోదకరమైన చిత్రము.

విజయా వారి:

గుండమ్మ కథ (తెలుగు)



కా: ఎన్. టి. రామారావు, సావిత్రి, నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

దర్శకత్వం: కె. కామేశ్వరరావు బి. ఏ.

నిర్మాతలు: నాగిరెడ్డి మరియు చక్రపాణి.

ప్రభాత్ హైద్రాబాద్

అలంకార్ నిజాంద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30 గం॥

ప్రభాత్ టాకీస్‌లో హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

8వ వారం:

రామా- వరంగల్ మోహన్- నిజామాబాద్

—విజయ విడుదల.

'నాకొక స్వంత సేవింగ్స్ బ్యాంక్ పాస్ బుక్!...'

...శ్రేష్ఠమయినది కాలేయినపని ఇ రోజు— అందుచే ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో నా సేవింగ్స్ బ్యాంక్ ఎక్కవుంటు వున్నదిగనూ, నా చేరికి వచ్చిన ప్రతి పైసను అ ఎక్కవుంటులో వేయుదును, దానిని నే నెందులకు విలవచేయుచున్నానంటారా?—ఆ, ... అదే నా రహస్యము!"

ప్రత్యేక సౌకర్యము

సంవత్సరమునకు మీకు 100 చెక్కులు: ఎప్పుడు కావలసిన అప్పుడు, ఎంత సొమ్ము కావలసిన అందుకు నోటీసీయనక్కరలేనందుగనే తిరిగి కావచ్చును — ఆ మీరు విలవయుండిన ధనమునకు. సంవత్సరమునకు 3% వడ్డీ వచ్చుచుండ.

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

టి. డి. కన్నూరా, అధ్యక్షుడు సేవింగ్స్

ఇంటర్ వ్యూలు

దక్కన్ క్రానికల్, సియాసత్, గోలకొండ పత్రికలలో 25-5-62న ప్రచురించిన యీ కార్యాలయపు ప్రకటనలోని వివిధ పదవులకు దరఖాస్తులు పెట్టియున్న అభ్యర్థులు మరియు యీ కార్యాలయమునుండి వ్యక్తిగతమైన ఆహ్వానములు అందియున్నట్టి అభ్యర్థులు దిగువ పేర్కొనబడిన తేదీలు సమయములలో సోమాజిగూడల వజీద్ మ్యాన్‌షన్స్ 6-3-807 నెంబరులోని జిల్లా పరిషత్ కార్యాలయములోని డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీముందు హాజరుకావలెను.

29-6-1962 ఉ॥ 11.00 గం॥ ఉపాధ్యాయులు, మెట్రిన్టి అసిస్టెంట్ల పదవులకు అభ్యర్థుల ఇంటర్ వ్యూ.

1-7-1962 ఉ॥ 11-00 గం॥ లోవర్ డివిజన్ గుమాస్తాలు టైపిస్టుల పదవులకు అభ్యర్థుల ఇంటర్ వ్యూ.

" " సా॥ 3-00 గం॥ విలేజి లెవెల్ వర్కర్లు మరియు గ్రామసేవికలు.

ఎమ్, గోపాలకృష్ణారావు

కార్యదర్శి, జిల్లా పరిషత్, హైద్రాబాద్

4వ మహత్తర వారం

శ్రావ్యమైన సంగీతమునిచ్చే నిపుణులు: శంకర్ జైకిషన్.

ప్రకాష్ పిక్చర్స్:

హరియాలి- ఔర్- రాస్తా

కా: మాలాసిన్హా, మనోజ్‌కుమార్, శశికళ, పెంటెల్, ఓంప్రకాష్.

బసంత్ హైద్రాబాద్ ఫోన్: 34472 ఆటలు: 3-15, 6-15, 9-30.

ప్యారడైజ్ నిజాంబాద్ ఫోన్: 72984 ఆటలు: 6-15, 9-30.

ఫేమస్ పిక్చర్స్ రిలీజ్.

సెంట్రల్ రైల్వే

నోటీసు

భారతాధ్యక్షుని తరపున సికింద్రాబాద్ అన్‌క్లెయిమ్డ్ గుడ్స్ కార్యాలయములోని నోటీసు బోర్డుపై ప్రదర్శింపబడిన జాబితా ప్రకారం సికింద్రాబాద్ గుడ్స్ కార్యాలయంలో ఎవరికి వర్తించనివి హక్కులేనట్టి వాటిని ఇండియన్ రైల్వేల చట్టపు 55, 56 సెక్షన్ల ప్రకారం 15-7-1962 ఆదివారం ఉ॥ 10-00 గం॥ బహిరంగ వేలంలో అమ్మబడును వేలమునకు సంబంధించిన వస్తువుల తూనిక, పరిమాణం సంఖ్య సరైనవని నిరూపించుటకు రైల్వేవారు బాధ్యత వహించరు. మరియు వేలమునకుగల వస్తువుల నిలిపివేయుటకు హక్కులగియున్నారు. వేలమునకుగల అమ్మకమునకుగల వస్తువులను 14-7-62 శనివారం ఉ॥ 11-00 గం॥ నుండి 1-00 గం॥ మరియు సా॥ 2-00 నుండి 5-00 గం॥ మధ్య తనిఖీ చేసుకోవచ్చును.

రైల్వే ఆక్సిడెంట్స్ కమిటీ

రిపైరయిన రైల్వే పనివారలతోసహా ప్రజలు ఇండియన్ రైల్వేలలో జరుగు రైలు ప్రమాదములపై తమ వుద్దేశ్యములు మరియు వాటి నివారణకు సలహాలను దిగువవారికి 20-7-1962 లోపు అందునట్లు పంపవలెను.

పి. సి. షుయేల కార్యదర్శి రైల్వే ఆక్సిడెంట్స్ కమిటి.

రైల్ భవన్ న్యూఢిల్లీ.

8వ మహత్తర వారం

నిటి పిక్చర్స్:

వల్లా క్యా బాత్ హై

కా. మిథున్‌కపూర్, శ్రీదేవి, నిమి, కె. ఎస్. సింగ్, అశ్వత్థాచార్య, మోహన్ ఫోటి.

ప్యాలెస్- హైద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30.

లక్ష్మి- గుల్బర్గా

—రూపం పిక్చర్స్ విడుదల.

నేడు

సా॥ 2-30 గం. మ్యాట్నీ.

ఉత్తమ ఇల్లాలు (తెలుగు)

కా॥ సావిత్రి, జెమినీగణేశన్.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్

ఫోన్ నెం: 5996.

పిప్
చల్లి
అవి ఎట్లు
చస్తయో చూడండి

రాంటి కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్.

SC. 579 EVEREST

లఢక్ లో పరిస్థితి మెరుగవుతున్నది

చైనీయుల సరికొత్త దురాక్రమణ వార్తలపై నెహ్రూ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 20

లఢక్ పరిస్థితి ఇప్పుడు మునకు పూర్వంకన్నా చాలా అనుకూలముగా ప్రయోజనకారిగా ఉన్నదని ఈపరిస్థితి రోజు రోజుకు ఇంకా మెరుగవుతున్నదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభకు హామీ ఇచ్చారు.

లఢక్ ప్రాంతంలో చైనా మరియు భారత దేశాల సైనికసంచలనం రక్షణ ఏర్పాట్లు కొనసాగుతున్నవి. ఐతే ఇవి కొద్ది ప్రాంతానికిమాత్రమే పరిమితమై ఉన్నాయి. చైనా సైనికులు అక్కడ అక్కడ అరమైలు లేక 2 మైళ్ళవరకు ముందుకు చొచ్చుకొనివచ్చియుండవచ్చని అంతమాత్రాన దానిని పరిత్రోత్త దురాక్రమణగా వర్ణించ వీలులేదని అన్నారు ప్రధాని నెహ్రూ: చైనీయులు వాస్తవంగా ముందుకు చొచ్చుకొని రాలేదని ఉభయ పక్షాలు తమ అనుకూల స్థావరాలకై ప్రయత్నిస్తున్నాయని వివరించారు.

ఈమధ్య చైనా ఇండియాలమధ్య నడచిన ఉత్తర ప్రత్యుత్తరాల ప్రతి పదికపై వార్తా పత్రికలలో ప్రచురింపబడిన సమాచారం సత్యాల గంద్రగోళ పరిచేదిగా ఉన్నదని శాపున యదార్థ స్థితిని తెలుసుకొన గోరుతూ హేంకారువా ఒక వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ప్రధాని నెహ్రూ ప్రకటనతర్వాత స్పీకర్ హుకుంసింగ్ వాయిదాతీర్మానంపై చర్చకు అనుమతి ఇవ్వలేదు.

ఇండియా- బ్రిటన్ ల మధ్య టెలిఫోను సౌకర్యాలు

న్యూఢిల్లీ, జూన్ 20

వచ్చే నెల ఒకటవ తేదీనుంచి ఇండియా, బ్రిటను దేశాలమధ్య టెలిఫోను పిలుపులకు తొలిసారిగా పరవతి కార్డు సౌకర్యాన్ని ప్రవేశ పెడుతున్నారు.

500 రూపాయల సెక్యూరిటి డిపాజిట్ను కట్టి, టెలిఫోను పిలుపుల ఛార్జీలను చెల్లిస్తానని హామీ యిచ్చిన భారత దేశంలోని టెలిఫోను చందాదారులు యీ కార్డు సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చును.

అణ్వాయుధ పరీక్షలు

రష్యా ప్రారంభించవచ్చని ఆర్థర్ డీన్

వాషింగ్టన్, జూన్ 20

జెనీవా నిరాయుధీకరణ సంప్రదింపులలో యు-ఎస్- ప్రధాని ప్రతినిధి ఆర్థర్ డీన్ రష్యా ఈ సంవత్సరము మరల అణ్వాయుధ పరీక్షల ప్రారంభించవచ్చునని పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

అట్టి పరీక్షలు జరిగే వరకు అణ్వాయుధ నిషేధ ఒప్పందము జరిగే అవకాశాలు లేవన్నారాయన.

జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ మృతి

జగిత్యాల, జూన్ 20

స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ చాకుంట రామచంద్రరావు ఈ నెల 16వ తేదీన మృతి చెందినారు. వీరు గత యెనిమిది సంవత్సరములు ఏ రాజకీయపార్టీతో సంబంధ ముంచుకోక మునిసిపల్ చైర్మన్గా తమ విధ్యుక్త ధర్మాన్ని వెరవేర్చి పట్టణ ప్రజల మన్ననల బడినివారు.

వేలాది స్త్రీ పురుషులు వీరిఅంతిమ దర్శనము చేసుకొని తోళ్లు [illegible] వారు.

సంకుచితత్వ భావాలకు అతీతంగా ఉండాలి

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య సలహా

కర్నూల్, జూన్ 20

దేశప్రజలు తాము భారతీయులమని దేశమంతా ఒకటేనన్న భావముతో వ్యవహరించాలని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య ఇక్కడ సూచించారు. జిల్లా కాంగ్రెసు కమిటీ ఐ. ఎన్. టి. యు. సి. పెక్కు ఇతర సంస్థలు బహిరంగసభలో సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ భాషా ప్రాంతీయ కులతత్వాలకు అతీతముగా ప్రజలు వ్యవహరించాలని కాంగ్రెసు అధ్యక్షులు తెలిపారు. అన్నిరాష్ట్రాలలోను జాతీయసమైక్యతా సమితిశాఖలు ఏర్పడి జాతీయ సమైక్యతా ప్రచారము చేసిన కాగుంటుందని వీరన్నారు. తమను పెద్దలు కాంగ్రెసు అధ్యక్షులుగా చేయడములోగల ఉద్దేశ్యము యువకులకు దేశ బాధ్యతత్వాన్ని ఇవ్వాలనే అభిలాష యేనని చెప్పారు. ప్రజలు ఇచ్చే సహకారముతో తాము తమపైగల గురుతర బాధ్యతల నిర్వహించగలమన్నారు.

పి.సి.సి. మాజీ అధ్యక్షుల ఫొటోలు

గాంధీభవన్లో అలంకరణకు నిర్ణయం

హైద్రాబాద్, జూన్ 20

ఇప్పటివరకూ తెలంగాణ, ఆంధ్ర కాంగ్రెసు కమిటీలకు అధ్యక్షులుగా పనిచేసినవారందరి చిత్రపటాలకూ గాంధీభవన్లో అలంకరించడానికి ప్రదేశ్ కాంగ్రెసు నిర్ణయించింది. ఈ చిత్రపటాలన్నీ కూడా ఒక నెల రోజుల్లోనే తయారు చేయించి అలంకరించడానికి శ్రీ బ్రహ్మయ్య పూనుకుంటున్నారు.

హైదరాబాదులోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి

గత మే నెలలో 24,457 మంది పాఠకులువచ్చారు వారికి 18,500 గ్రంథాలను ఇచ్చారు. బాలల విభాగంలో పాఠకుల సంఖ్య [illegible] వారికి 3,895 పుస్తకాలు [illegible] గ్రంథాలయంలోనున్న [illegible] సభ్యులకు [illegible] నిచ్చారు.

విదేశ కార్యక్రమాల్లో తెలుగు భాషకు స్థానం

సమాచార ప్రసారశాఖ మంత్రికి ప్రవాసాంధ్ర మహాసభ మెమోరాండం

న్యూఢిల్లీ, జూన్ 20

ప్రవాసాంధ్ర మహాసభ ప్రతినిధి వర్గం ఒకటి కేంద్ర సమాచార మంత్రి శ్రీ గోపాలరెడ్డిని కలిసి ఆలిండియా రేడియో విదేశీ కార్యక్రమాలలో తెలుగును కూడా చేర్చించాలనికోరుతూ మెమోరాండం ఇచ్చారు.

ప్రవాసాంధ్ర మహాసభాధ్యక్షుడు శ్రీ లంకానక్యం, శ్రీ ఎం.వి. రమణారావు, శ్రీ బి. సదానందమూర్తి విజయవాడ రేడియో స్టేషన్ కార్యక్రమాల్ని అందరూ వినగలిగేట్లు స్టేషన్ శక్తి పెంచాలని కూడా నేడు డా॥ గోపాలరెడ్డిని కలిసినప్పుడు కోరారు. ఒరిస్సాలో 10 లక్షలమంది ఆంధ్రులు వున్నందున కటక్ స్టేషన్ నుండి తెలుగు కార్యక్రమాలు కూడా ప్రసారము చేయాలని వీరు సూచించారు కూడా

నేడు 6-00 గం॥లకు
ప్రహ్మాండమైన విడుదల
అన్నపూర్ణ పిక్చర్
"ఇద్దరు మిత్రులు"
(తెలుగు)
తా॥ వాగేశ్వరరావు-ఇ.వి.సరోజ
రాజసులోచన, రేలంగి.
సుభాష్టాకీస్
ముషీరాబాద్
ఆటలు: 6-00, 9-30 గం॥

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్గంజ్ అండ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, జూన్ 20
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుర్రలు బియ్యం	54-00 58-00
గుజ్జలు	60-00 61-00
నెం. 19 సెంబర్లు	52-00 57-00
దొడ్డు బియ్యం	48-00 51-00
గర్కలు	50-00 52-00
జానకరాలు	58-00 60-00
బంగారు తీగలు	64-00 67-00
గొట్టెబియ్యం	42-00 46-00
24 సెంబర్లు	65-00 67-00
ఎస్.కె.కె. బియ్యం	64-00 66-00
కొత్తసాంబర్లు	66-00 78-00
పాతసాంబర్లు	86-00 94-00
కుసుమ బియ్యం	58-00 59-00
పచ్చజొన్నలు	39-00 40-75
చట్టిజొన్నలు	39-00 42-00
తెల్లజొన్నలు	45-00 50-00
వరిపు	156-00 157-00
కందులు పెద్దవి	51-00 58-75
కందులు చిన్నవి	47-00 49-00
మినుములు	78-00 81-50
పెసలు	48-00 45-50
పెసలు	48-00 52-00
ఉలవలు	29-00 31-00
వెల్లెం	44-00 51-00
మిరపకాయలు	148-00 208-00
చింతపండు	70-00 100-00
పుల్లిగడ్డ	15-00 19-00
తెల్లిగడ్డ	82-00 88-00
తెల్లనువ్వులు	108-00 180-00
ఆముదాలు	59-00 60-00
ధనియాలు	58-00 68-00
కుసుమలు	54-00 56-00
ఇలాతివల్కు పెద్దది	100-00 102-00
ఇలాతివల్కు పం॥ 18	74-00 80-00
బర్మా గోధుమలు	62-00 70-00
శర్బతి గోధుమలు	58-00 61-00
పత్తిగింజలు	36-00 42-00
కందిపప్పు పెద్దది	70-00 72-00
కందిపప్పు చిన్నది,	63-00 65-00
పెసరపప్పు	58-00 56-00
మినుపపప్పు	110-00 112-00
పెసరపప్పు	68-00 70-00
పల్కుమూడె 10 కిలో	16-00 18-12
కల్నిపిండి	26-75 27-00

వెండి, బంగారు ధరలు

సముద్రాలరామలింగయ్య
ఫోన్ నెం. 4890
హైద్రాబాద్, జూన్ 20

బంగారం 10 గ్రాం	125-75
ఆర్నోక్ ఫిన్	127-00
సవరను	97-00
వెండి(100)	215-00
వెండిపిల్లర	2-25

.....

ఢిల్లీలో దర్జీల ప్రదర్శనలు

న్యూఢిల్లీ, జూన్ 20

దర్జీ పరిశ్రమలో కంట్రాక్టు పద్ధతిని రద్దు పరచాలనీ తమ తమ పరిస్థితులను అభివృద్ధి పరచాలనీ కోరుతూ ఢిల్లీ నగరంలోని 500 మందికి పైగా దర్జీలు నేడు ఊరేగింపు జరిపి పార్లమెంటు భవనం ముందు ప్రదర్శనలు సాగించారు. వీరు ప్రధానికి ఒక మెమోరాండం సమర్పించారు.

నేడే! రాత్రి 9-30 లకు నేడే!
హైద్రాబాద్ నగరంలో తొలిసారి ఫిలింనటీనటులు, హాస్యనటులు, నేపథ్యగాయకులు, ఖవాలీ కళాకారుల అపూర్వ సమ్మేళనం.
ఫిలిం కళాకారుల బ్రహ్మాండమైన
కదంబ కార్యక్రమం
(హరిచరణ్ హిందీ హైస్కూలు సహాయార్థం)
తారలు: విజయచౌదరి కుమారినాజ్, జాజీమ రెండరో వాట్యతారలు;
హాస్యనటులు: మారుతి, అన్వర్ హుస్సేన్
నేపథ్యగాయకులు: ముబారక్ బేగం
ఖవాలీరాణి: కామినీదేవి
గాంధీభవన్ థియేటర్ లో
హైద్రాబాద్.
ప్రవేశరుసుము: రు. 15/- 10/- 5/-, 8/-.
మధ్యాహ్నం 2 గంటల నుండి థియేటర్ వద్ద మాత్రమే టికెట్లు దొరుకును.

శ్రీరేపు శుభ్రాహ్నం 12-30 గొప్ప విడుదల
శాస్త్రీయమైన సంగీతం, సొంపైన నృత్యములుగల మహత్తర పౌరాణిక చిత్రం.
విజోద్ ఫిల్మ్స్
నాగ్ దేవత
పాములచే పూర్తి నాగస్వరం పాటవిని ఆనందించండి.

దర్శకత్వం: శాంతిలాల్ సోని
సంగీతం: ఎస్. ఎన్. త్రిపాఠి
తా॥ అంజలీదేవి, మహిపాల్, శశికళ, బి. ఎమ్ వ్యాస్, నిరంజనశర్మ, లీలాచిట్నీస్.
వారంగ్- (పూర్తిఏర్ కండిషన్డు) హైద్రాబాద్
శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.
—ఉషా ఫిల్మ్స్ విడుదల.

మహబూబు నగర్ జిల్లాలో వ్యవసాయాభివృద్ధి

రైతులకు మరింతగా సహాయం

హైద్రాబాద్, జూన్ 20

మహబూబ్నగర్ జిల్లాలో వ్యవసాయోత్పత్తి చేయూత నివ్వడానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలములో 64.171టన్నులరసాయనికఎరువులనుపంపిపెట్టారు. రు. 1 48,817ల ఖరీదుగల ఆయిల్ ఇంజన్లను, విద్యుత్ మోటార్లను రైతులకు తక్కువ బుణాలపై ఇచ్చారు. 819 కొత్త బావుల త్రవ్వకం, 200 పాత బావుల మరమ్మత్తు లక్ష్యంగా రు 4 79,818 లతో 811 కొత్తబావులను త్రవ్వి 226 పాతబావులను మరమ్మతు చేయించారు. మొక్కలకు పట్టే వ్యాధుల నిరోధానికి 60 వేల రూపాయలను కేటాయించారు. ఈ మొత్తాన్ని 2,68,958 ఎకరాల ప్రాంతంలో ఖర్చు పెట్టారు.

విత్తనాల నిల్వలు, విత్తనాల క్షేత్రాల నిర్మాణానికి రూ.1 95,100 లను ప్రత్యేకించగా రు 1,86 658 81 న.పై లను 12 సింగిల్ యూనిట్ విత్తన క్షేత్రాలకు ఖర్చుపెట్టి కేటాయింపు ప్రకారం వాలుగు సమైక్య క్షేత్రాలను స్థాపించారు. విత్తనాల గోదాములను ఇరవై మూడింటిని నిర్మించి అందులో 16 గోదాములను పంచాయతీ సమితులకు స్వాధీనము చేశారు.

తృతీయ ప్రణాళిక పథకాలు

తృతీయ ప్రణాళిక పథకాలలో బ్లాకు నిధుల క్రింద రూ. 11 21,460 లను ప్రణాళికా నిధుల క్రింద రూ. 8,26,000 లను బ్లాకు స్థాయిలో విత్తనాల అభివృద్ధికై ప్రతిపాదించారు. బ్లాకు నిధులనుంచి రు 2,22,600 లతోను ప్రణాళికల నిధులనుంచి రూ. 78 750 లతోను వరి, గోధుమ మొదలైన వాటిని మేలు రకం విత్తనాలను కొంటారు.

తృతీయ ప్రణాళికలో రైతులకు దీర్ఘకాలిక బుణాలనిచ్చి ఫలసాయోత్పత్తిని స్థాపించడానికి బ్లాకు నిధుల క్రింద 8 28 000 లను ప్రణాళికా నిధుల క్రింద రు. 1 44,400 లను కేటాయించారు.

తృతీయ ప్రణాళికా కాలములో విద్యుత్ మోటార్ల సరఫరాకు రు. 7,92,500 లను కేటాయించారు. ఆయిల్ ఇంజన్ల సరఫరాకు బ్లాకు నిధుల క్రింద రూ. 15,89 000 లను ప్రణాళికల నిధులక్రింద రు. 1,47,500 లను కల్పించారు. కొత్తబావుల త్రవ్వకానికి రూ. 28 51 500 లను పాత బావుల మరమ్మత్తుకు రూ. 15,09,750 లను అడ్వాన్స్ బుణాలుగా ఇవ్వడానికి తీర్మానించారు దీనికి తోడు నూతన బావుల సబ్సిడీ పథకం క్రింద 2 555 కొత్త బావుల త్రవ్వకానికి రు. 19,16,260 ను ప్రత్యేకించారు.

పారిశ్రామిక వాటిక

తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో రూ. 7,05,000 ల వ్యయముతో ఒక పారిశ్రామిక వాటికను రూ. 8,68,000 లు కేటాయించిన గ్రామీణ పారిశ్రామిక వాటికకు తోడుగా-నిర్మించ నిర్ణయించారు. ఫలసాయాధి వృద్ధికై రూ. 201 000లను ప్రత్యేకించారు వంశపారం పర్యంగా వస్త్రకళాకారులకు శిక్షణ గరపడానికి షాద్నగర్లో వున్న ప్రాంతీయకళాకారులశిక్షణకేంద్రానికి రు 4,02,794 లను ఖర్చుచేయ నిర్ణయించారు.

సహకార సంఘాలకు కావలసిన సాధనాలు, పనిముట్లు సరఫరా పర్యవేక్షణ పథకాన్ని రూ 6,74,750 ల వ్యయంతో అమలు జరుపనున్నారు. వడ్రంగులకు, కుమ్మరులకు మేలురకం సాధనాలను రూ. 2 62,260 ఖర్చుతో సరఫరా చేస్తారు.

.....

సంఘ విద్రోహశక్తులపై పోలీసుదాడి

హైద్రాబాదు, జూన్ 20

నగర పోలీసు అసిస్టెంటు కమీషనర్ శ్రీ శాంతికుమార్ ఆధ్వర్యాన గతరాత్రి పోలీసుసిబ్బంది అధికారులు సంఘ విద్రోహ శక్తులపై జరిపిన ఆకస్మిక దాడులలో నిటులను ఆకర్షిస్తున్న యిద్దరు వ్యభిచారిణులను పట్టుకొన్నారు- ఇంకా ఆబ్కారీ చట్టం క్రింద 8 కేసులను రిజిస్టరు చేయటము జరిగింది- జూదమాడుతున్నందుకు యిద్దరిని అరెస్టుచేయటం జరిగింది-

(ఎ-ఎన్- ఎస్-)

గొప్ప కథ — ఉత్తమ కథాస్వవిధానం — అత్యుత్తమ దర్శకత్వం
తీయని పాటలు — అందంకీనచ్చే బాణీలు — మధురమైన గొంతులు
ఈ ప్రథమశ్రేణి లక్షణాలన్నీ కలిసి ఈ గొప్ప చిత్రాన్ని తయారుచేశాయి!
కుటుంబంలోని అందరినీ అలరించే ఈ సాంఘిక చిత్రాన్ని మీరు చూడకుండా ఉండలేరు!!

మీ అభిమాన థియేటర్లో
సాగర్ ఈ రోజు 8 ఆటలు: 8-05, 6-30, 9-30 గం॥
హైద్రాబాద్
శుక్ర, శని, ఆదివారాలలో 4 ఆటలు: ఉదయం 11 గం॥ సా॥ 3-30, 6-00, 9-30.
అజంతా ప్రతిరోజూ 3 ఆటలు: 3-30, 6-0, 9-30 గం॥
సికింద్రాబాద్
మరియు
లక్ష్మి- వరంగల్ ప్రభాత్- ఖమ్మంమెట్టు

మాటలు: టి. గోపీచంద్
సంగీతం: అశ్వత్థామ
పాటలు: మల్లాది, శ్రీశ్రీ, కొసరాజు, ఆరుద్ర
నటవర్గం:- నాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, జి. వరలక్ష్మి, రమణారెడ్డి, సురభి బాలసరస్వతి, లీలావతి, సుకుమారి, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, మిక్కిలినేని, సి. ఎస్. ఆర్, ధూళిపాళ్ళ వగైరా.
హిందీతారలు:- "మి నూ ము ం తా జ్" ప్రత్యేక నృత్యాలు
నేడే చూడండి!! —వాణీరిలీజ్.

16 సంయుక్త వారం

కమల్ హైద్రాబాద్
రాజేశ్వర్ నిజాంబాద్
ఆటలు: 6-00, 9-30.
శ్రీనివాస్ వరంగల్
అశోక్ నిజామాబాదు
శ్రీ ఫిలిమ్స్ విడుదల.

Edited Printed and Published by N. NarothamReddy M.A. for the Golkonda PublitdLtd caonGolkonda Press Printing Hyderabad (A p).